

గురుగీత



స్వామి సుందర చైతన్యానంద

గురుగీత



జ్ఞానబ్రహ్మ

స్వామి సుందర చైతన్యానంద

గురుగీత

స్వామి సుందర చైతన్యానంద

ప్రథమ ముద్రణ ..... 1993 ... డిశంబరు ... 2000 కాపీలు
ద్వితీయ ముద్రణ ..... 1994 ... ఆగష్టు ... 2000 కాపీలు

ప్రతులకు :

సుందర చైతన్య ఆశ్రమం
ధవళేశ్వరం - 533 125
ఫోన్ : 77378

వెల : రు 8-00

ముద్రణ :
శ్రీ లక్ష్మీగణపతి బైండింగ్ వర్క్సు
కొవ్వూరు - 534 350
ఫోన్ : 575

రెండు మాటలు

మిత్రమా !

లే........లే........ నిద్రించింది చాలులే .....

రాత్రి ఎలాగో పోయింది. పగలు కూడా వృథాపోతే ఎలా?

యుగాలు నిద్రించాము. అయినా మగత వీడలేదు. మమత తీరలేదు.

ఎన్నిసార్లు పుట్టామో మహిలో?

ఎన్నిసార్లు కలిశామో మట్టిలో?

దీపాలు వెలిగింది ఎన్నిసార్లు? ఆరింది ఎన్నిసార్లు?

ఈ దీపం కూడా కొడిగట్టే ప్రయత్నంలో ఉంది.

తడి ఆరేలోగా గుడి చేరాలి. బడి వదలేలోగా బుద్ధి పండాలి.

ఎటు చేరాలి?

ఎలా చేరాలి?

ఎవరు చేరుస్తారు?

అటు పోవాలి. అలాగే పోవాలి. వారే చేరుస్తారు.

అదొక విచిత్రమైన దారి. దారి గాని దారి. దారి దొరికితే దరి దొరికినట్లే. దొంగలంతా దొరలుగా మారింది ఆ దారిలోనే. ఎలా చేరాలో దారే చెబుతుంది. నోరులేని తాను చెవిలేని నీకు చెప్పకనే ఎలా చెబుతుందో మనసు లేకుండా గ్రహించాలి.

ఇక ఎవరు చేరుస్తారు అంటావా? చేరినవారే. దరిని చేరిన వారే దరిజేరుతారు. దారిని పట్టిస్తారు. దరిని అందిస్తారు. ఎవరు వారు?

వారే గురువులు. అదృష్టవంతులకి లఘువులు. జ్ఞాన కరువును దీర్చు కల్పతరువే సద్గురువు.

జీవ బ్రహ్మలను ఏకము చేయు మహితాత్ముడే గురుదేవుడు.

"గురోః ప్రసాదా దన్యత్ర నాస్తి సుఖం మహీతలే"

గురుదేవుని అనుగ్రహమునకు దూరంగా ఈ ప్రపంచంలో సుఖమెక్కడా లభించదు.

గురువును అందరూ సమీపించ గలరు. గురువుతో కలిసి అందరూ జీవించలేరు.

గుర్తు తెలిపే గురువును గుర్తించి జీవించాలంటే తన గుర్తులను ముందుగా చెడిపేసుకోవాలి. అప్పుడే చెడని అందము చిత్తములో నిక్షిప్తమౌతుంది.

గురువు ఎవరు? గురుదేవుని మహిమ ఎలాంటిది?
గురువు వద్ద ఎలా జీవించాలి? ఎలా చరించాలి?
ఎలా తరించాలి?

ఈ గుర్తులన్నీ తెలిపే అమోఘ గ్రంథమే 'గురుగీత'.

'శ్రీ గురుగీత' అనెడి ఈ గ్రంథము స్కాందపురాణాంతర్గతము. దీనిని సనత్కుమార సంహితగా పేర్కొంటూ ఉంటారు. ఈ గ్రంథము పార్వతీ పరమేశ్వరుల సంవాద రూపమున తెలియుచు శిష్టాచార సంప్రదాయమున శోభించుచున్నది. మూడు అధ్యాయములలో 35 శ్లోకములలో వెల్గొందుచున్నది. సాధకులకు సానుకూలమైన గ్రంథమై నందున ఆంధ్రాను వాదముతో అందిస్తున్నాము.

గమ్యము అందరికీ ఒక్కటే అయినా.... మార్గాలు ఎన్నో? మనసులను బట్టి మార్గాలు. మార్గాలను బట్టి మహితాత్ములైన గురువులు.

మార్గాలు వేరుగా ఉన్నా గురువులంతా ఒక గమ్యం వారే. దారులు వేరు. దరి ఒక్కటే. ద్వారాలు వేరు. ఆలయమొక్కటే.
శిక్షణ యోగ్యులైన శిష్యులకు ధీమంతులైన గురువులు దీక్షనిచ్చి మోక్షమార్గాన్ని సుగమం చేస్తారు. వారే దీక్షా గురువులు. ఈ విషయాన్ని గురుగీత సుస్పష్టం చేస్తుంది.
శిష్యులను తరింపచేయుటకు గురువులకు అనేక మార్గాలున్నాయి. దీక్ష ఒక్కటే గాదు.

కొందరు గురువులు శిష్యులకు సూక్ష్మ విషయములను బోధించి, సందేహములను తొలగించి, వివేకమును వృద్ధిచేసి మోక్షమార్గమును సుస్పష్టం చేస్తారు. అట్టివారిని విచార గురువులు అంటారు.

కొందరు గురువులు దర్పణము వలె నిర్మలంగా ఉంటారు. వారు ఏమీ బోధించరు. అట్టి గురువును సమీపించగనే అద్దములో ప్రతి బింబము తెలియునట్లు గురువులో తన స్వాత్మరూపమును దర్శించి శిష్యుడు తరించిపోతాడు. అట్టి గురువులను దర్పణ గురువులు అంటారు.

క్రౌంచపక్షి తన బిడ్డలను వదలి ఆహార సంపాదనకై దూరముగా వెళ్తుంది. అలా దూరంగా వెళ్ళిన తల్లి పక్షి అక్కడ తన బిడ్డలను స్మృతికి తెచ్చుకుంటుంది. బిడ్డలు తల్లి పక్షి స్మృతిలో మెదలగనే పక్షి పిల్లల ఆకలి తీరుతుంది. అలాగే గురుదేవుడు శిష్యులకు దూరంగా ఉన్నా తన శిష్యులను తలచుకోగానే వారికి రక్షణ లభిస్తుంది. శిక్షణ ప్రాప్తిస్తుంది. అట్టి గురువులను క్రౌంచపక్షి గురువులు అంటారు.

చందన వృక్షములు సుగంధమును వెదజల్లుతూ తమ పరిసరాలలో వున్న వృక్షాలను సుగంధముతో నింపుతూ ఉంటాయి. అలాగే కొందరు గురువులు తమ సన్నిధికి చేరిన వారిని చందన వృక్షముల వలె ఆధ్యాత్మిక సౌరభంతో నింపుతూ ఉంటారు. అట్టి గురువులను చందన గురువులు అంటారు. కానీ ఇక్కడ మరొక ముఖ్య విషయాన్ని మనం గుర్తించాలి. గ్రహించాలి. చందన వృక్షానికి సమీపంగా యున్నను అరటి చెట్లు, వెదురు చెట్లు చందన సుగంధమును స్వీకరించలేవు. అలాగే కొందరు అనర్హులు గురు సాన్నిధ్యములో యున్నను గురుదేవుని అనుగ్రహమునకు పాత్రులు కాలేరు.

తాబేలు తన బిడ్డపై చూపును ప్రసరించగనే బిడ్డ శక్తివంత మవుతుంది అంటారు. అలాగే గురుదేవుడు శిష్యునిపై తన అనుగ్రహ చూడ్కులను ప్రసరింపచేయగనే శిష్యుడు ఆధ్యాత్మిక జ్ఞానముతో శోభిస్తాడు. అట్టి గురువులను కచ్ఛప గురువులు అంటారు.

తన స్పర్శతో ఇనుమును స్వర్ణముగా మార్చుతుంది పరసవేది. అలాగే తన దివ్యస్పర్శచే శిష్యుని జ్ఞానవంతునిగా చేస్తారు గురుదేవులు. అట్టి గురువులను పరస గురువులు అంటారు.

ఛాయానిధి అనే పక్షి ఒకటి ఉందట. దాని నీడ ఎవరిపై పడుతుందో వారు చక్రవర్తి అవుతారట. అలాగే ఏ మహాత్ముని నీడ పడగానే మానవులలో ఆధ్యాత్మిక ఆలోచనలు ప్రారంభమై, తత్త్వదర్శనము లభించునో అట్టి గురువులను ఛాయానిధి గురువులు అంటారు.

నాదనిధి అనే ఊయి ఒకటి ఉందంటారు. ఏ లోహము యొక్క శబ్దము ఆ ఊయిని చేరినను వెంటనే ఆయా లోహములు

బంగారుగా మారుతాయని చెబుతారు. అలాగే శిష్యుని ఆర్తనాదము గురుదేవుని శ్రోత్రమును చేరగనే శిష్యుడు జ్ఞానవంతుడై తరిస్తాడు. అట్టి గురువులను నాదనిధి గురువులు అంటారు.

గురుభక్తి లేనివారికి గురువు లభించినా ప్రయోజన ముండదు. అన్నం విలువ ఆకలున్నప్పుడే తెలుస్తుంది.

గురు వైభవము వర్ణనాతీతము. గురు మహిమ అనిర్వచనీయము. అనేక జన్మల పుణ్యాల పంటగా సద్గురువు లభిస్తాడు. పాడు చేసుకుంటే పుణ్యం పోతుంది. మళ్ళీ జన్మలే మిగుల్తాయి.

మాయను తొలగించేందుకు గురుదేవుడు మన జీవితంలో ప్రవేశించాడు. ఆయన వద్ద మాయలను ప్రదర్శించడం అవివేకం. అజ్ఞానం.

మాయను విడిచి పెడదాం. మాయ మాటలను కట్టి పెడదాం. మాయను దాటి, మహిమను దర్శిద్దాం. మాధవుని సందర్శిద్దాం. మనము తరిద్దాం. ఇతరులను తరింప చేద్దాం.

ఈ విధంగా గురుఋణాన్ని, ఋషి ఋణాన్ని తీర్చుకుందాం.

సుందర చైతన్యాశ్రమం
21-12-1993.

మహిమాన్వితులైన
మహర్షుల బాటలో
మీ
స్వామి సుందర చైతన్యానంద

Seek Guru, O Mind

Swami Sundara Chaitanyananda

Remeber Guru, O mind, and sing His
glories,
Live in Him, be not shaken by the outward
non-essentials
Drink His nectar name, have no more
mundane thirst,
Listen to His eternal Voice, have no more
anxiety.
Behold Him in the heart by closing the
mind
Be overwhelmed by His Supreme silence
and thrill
Seek within, Be free from internal strife
Dissolve in Him, O mind, like salt in the
Sea !
Feel His Divine presence everywhere
Ingathering the senses and silencing the
intellect
Adore Him by serving all beings with love
Let you live, O mind, to tune His effulgence!

ఓం

శ్రీ గురుగీత

మొదటి అధ్యాయము

శ్రీ గురుప్రభావ వర్ణనము

అచిన్త్య వ్యక్తరూపాయ నిర్గుణాయ గుణాత్మనే ।

సమస్త జగదాధార మూర్తయే బ్రహ్మణే నమః । 1

చింతించ నలవికానివాడును, అవ్యక్తరూపుడును, గుణాతీతుడును, గుణయుతుడును సమస్త లోకాధారుడును, పరబ్రహ్మ స్వరూపుడును అగు దివ్యమూర్తికి నమస్కారము.

ఋషయ ఊచుః :-

సూత! సూత! మహాప్రాజ్ఞ! నిగమాగమ పారగ ।

గురుస్వరూప మస్మాకం బ్రూహి సర్వమలాపహమ్ । 2

ఋషులు పలికిరి :-

ఓ సూత మహర్షి! మహా ప్రాజ్ఞుడా! నిగమాగమ వేత్తా! ఓ సూతుడా! సర్వ దోషములను దూరము చేయునట్టి గురుదేవుని వైభవమును గూర్చి మాకు తెలుపుము.

యస్య శ్రవణ మాత్రేణ దేహీ దుఃఖాద్విముచ్యతే ।

యేన మార్గేణ మునయః సర్వజ్ఞత్వం ప్రపేదిరే । 3

యత్రాప్య న పునర్యాతి నర స్సంసారబన్ధనమ్ ।

తథావిధం పరం తత్త్వం వక్తవ్య మధునా త్వయా । 4

ఎవని యొక్క తత్త్వమును శ్రవణము చేయుటచేత జీవుడు శోకవిముక్తుడగు చున్నాడో, ఏ దివ్యమార్గము ననుసరించి మునులు సర్వజ్ఞత్వమును పొందిరో, ఏది ప్రాప్తించిన పిదప నరుడు సంసార బంధమున తగుల్కొనడో, అటువంటి ఉత్తమమైన గురుతత్త్వమును మీరు మాకు తెలుపుడు.

గుహ్యా ద్గుహ్యతమం సారం గురుగీతా విశేషతః ।

త్వత్ప్రసాదాచ్ఛ్రోతవ్యా తత్సర్వం బ్రూహి సూత నః । 5

రహస్యములలో కెల్ల రహస్యమైనదియు, సారభూతమైనదియు నగు గురుగీతను మీ అనుగ్రహము వలన విశేషముగ శ్రవణము చేయ నిచ్ఛగించుచున్నాము. ఓ సూత మహర్షి! మీరు దానిని మాకు పూర్ణముగా చెప్పుడు.

ఇతి సంప్రార్థిత స్సూతో మునిసంఘై ర్ముహుర్ముహుః ।

కుతూహలేన మహతా ప్రోవాచ మధురం వచః । 6

ఈ విధముగా పదేపదే శౌనకాది మహర్షుల చేత ప్రార్థింపబడినవాడై సూత మహర్షి కుతూహలముతో తియ్యని పలుకులను పలికెను.

సూత ఉవాచ :-

శృణుధ్వం మునయ స్సర్వే శ్రద్ధయా పరయా ముదా ।

వదామి భవరోగఘ్నీం గీతాం మాతృ స్వరూపిణీమ్ । 7

సూతుడు పలికెను :-

సంసారమనెడి రోగమును నశింపచేయునదియు,తల్లివంటిదియును అగు గురు గీతను చెప్పుచున్నాను. మహర్షులారా! మీరందరు ఉత్తమమైన శ్రద్ధతో, సంతోషముతో వినండి.

పురా కైలాస శిఖరే సిద్ధ గన్ధర్వ సేవితే ।

తత్ర కల్పలతా పుష్ప మన్దిరేఽత్యన్త సున్దరే । 8

పూర్వము సిద్ధ గంధర్వులచే సేవింపబడుచున్న కైలాస శిఖరము నందు మిక్కిలి మనోహరమగు కల్పలతా పుష్పమందిరమున

వ్యాఘ్రాజినే సమాసీనం శుకాది మునివన్దితం ।

బోధయన్తం పరం తత్త్వం మధ్యే మునిగణం క్వచిత్ । 9

మునిజనుల యొక్క మధ్యలో ఆసీనమైనట్టియు, శుకుడు మొదలైన మహర్షులచేత వందనీయమైనట్టియు, ఆ మహర్షి గణమునకు పరతత్త్వమును బోధించునట్టి ఒకానొక కాలమున

ప్రణమ్రవదనా శశ్వ న్నమ స్కుర్వన్త మాదరాత్ ।
దృష్ట్వా విస్మయ మాపన్నా పార్వతీ పరిపృచ్ఛతి । 10

సమీపమున ఉన్న మునివర్యులను గాంచి సదా నమస్కరించుచున్న పరమశివుని జూచి మిక్కిలి విస్మయ మొందిన పార్వతీదేవి తంపంచుకొని ప్రశ్నిస్తున్నది.

పార్వత్యువాచ :-

ఓం నమోదేవ! దేవేశ! పరాత్పర! జగద్గురో ! ।
త్వాం నమ స్కుర్వతే భక్త్యా సురాసురనరా స్సదా । 11

పార్వతి పలికెను :-

ఓ దేవా! దేవేశా! పరాత్పరా! జగద్గురో! దేవతలు, రాక్షసులు, మనుజులు నిరంతరము భక్తితో నీకు నమస్కరించుచున్నారు.

విధివిష్ణు మహేన్ద్రాద్యై ర్వన్ద్యం ఖలు సదా భవాన్ ।
నమ స్కరోషి కస్మై త్వం నమస్కారాశ్రయః కిల । 12

మహేశ్వరా! నీవు బ్రహ్మ విష్ణు మహేంద్రులంచేత సదా స్తుతింపబడుచున్నావు. సర్వదేవతలు నమస్కరించుటకు నీవు ఆశ్రయుడవై యున్నావు. అట్టి మీరు ఎవరి కొరకు నమస్కరించుచున్నారు?

దృష్ట్వై తత్కర విపుల మాశ్చర్యం ప్రతిభాతి మే ।
కిమే తన్న విజానేఽహం కృపయా వద మే ప్రభో ! । 13

మీరు నమస్కరించుచున్న కర్మను దర్శించి నేను మిక్కిలి విస్మయ మొందుచున్నాను. ఈ నమస్కారమునకు కారణమేమిటో నేను తెలియలేకున్నాను. కనుక ఓ ప్రభో! దయచేసి ఈ విషయమును నాకు తెలుపుము.

భగవాన్! సర్వధర్మజ్ఞ! వ్రతానాం వ్రతనాయకమ్ ।
బ్రూహి మే కృపయా శమ్భో! గురుమాహాత్మ్య ముత్తమమ్ । 14

భగవంతా! సమస్త ధర్మములం ఎరిగిన దేవా! వ్రతములన్నిటిలో శ్రేష్ఠవ్రతమై భాసించు గురువైభవ మనెడి వ్రతమును శంభో! నాకు దయచేసి తెలుపుడు.

కేనమార్గేణ భోస్వామిన్! దేహీ బ్రహ్మమయో భవేత్ ।

తత్కృపాం కురుమే స్వామిన్! నమామి చరణౌ తవ । 15

స్వామీ! ఏ మార్గము నవలంబించి జీవుడు బ్రహ్మత్వము నొందునో ఆ విషయమును దయతో నాకు బోధింపుడు. స్వామీ! నేను మీ చరణ కమలములకు నమస్కరించుచున్నాను.

ఇతి సంప్రార్థిత శ్శశ్వన్మహాదేవో మహేశ్వరః ।

ఆనంద భరిత స్స్వాన్తే పార్వతీ మిదమబ్రవీత్ । 16

అనేకసార్లు పార్వతీదేవి ప్రార్థించగా మనస్సునందు తృప్తి చెందిన మహేశ్వరుడగు మహాదేవుడు ఈ విధముగా పలికెను.

శ్రీ మహాదేవ ఉవాచ :–

నవక్తవ్యమిదం దేవి! రహస్యాతి రహస్యకమ్ ।

న కస్యాపి పురాప్రోక్తం త్వద్భక్త్యర్థం వదామి తత్ । 17

శ్రీ మహాదేవుడు పలికెను :–

రహస్యములలో అతి రహస్యమైనదియు, ఇంతవరకు ఎవ్వరికిని చెప్పబడనిదియునగు నిగూఢ విషయమును నీయందలి భక్తిని గాంచి వివరించుచున్నాను.

మమ రూపాసి దేవి! త్వమతస్తత్కథయామి తే ।

లోకోపకారః ప్రశ్నో న కేనాపి కృతః పురా ॥ 18

దేవీ లోక కళ్యాణము కొరకు నీవు అడిగిన ఈ ప్రశ్న గతంలో ఏ మేధావియును అడిగియుండలేదు. నీవు నా స్వరూపములో ప్రకాశించుదానవు. అందుచేత అతి రహస్యమైన ఈ విషయమును నీకు చెప్పుచున్నాను.

యస్య దేవే పరాభక్తిః యథాదేవే తథాగురౌ ।

తస్యైతే కథితా హ్యర్థాః ప్రకాశన్తే మహాత్మనః ॥ 19

ఎవనికి తన ఇష్టదైవమునందు గల ఉత్కృష్ట భక్తి సదా గురుదేవుని యందు నిలిచియుండునో అట్టివానికి సర్వ వేదాంత విషయములు అనుభవమునకు అందును.

యోగురుస్స శివః ప్రోక్తో యశ్శివస్స గురుస్స్మృతః ।

వికల్పం యస్తు కుర్వీత స నరో గురు తల్పగః । 20

జ్ఞానప్రదాత యగు గురుదేవుడే మంగళకరుడైన శివుడని చెప్పబడినాడు. శుభకరుడైన మహేశ్వరుడే గురువుగా స్మరింపబడి యున్నాడు. ఏ అజ్ఞాని భేదభావమును కలిగియుండునో అట్టివాడు గురుతల్పగతుడు పొందు గతిని పొందుచున్నాడు.

దుర్లభం త్రిషు లోకేషు తచ్ఛ్రుణుష్వ వదామ్యహమ్ ।

గురుబ్రహ్మ వినా నాన్యః సత్యం సత్యం వరాననే । 21

పార్వతీ! ముల్లోకములందు దుర్లభమైన దానిని నీకు చెప్పుచున్నాను. ఆలకింపుము. గురుదేవుని కన్నను అన్యమైనది లేదనుట పరమసత్యము.

వేదశాస్త్ర పురాణాని చేతిహాసాదికాని చ ।

మన్త్రయన్త్రాది విద్యాశ్చ మోహనోచ్చాట నాదికమ్ । 22

శైవశాక్తాగమాదీని హ్యన్యే చ బహవో మతాః ।

అపభ్రంశాస్సమస్తానాం జీవానాం భ్రాన్త చేతసామ్ । 23

వేదశాస్త్ర పురాణములు, ఇతిహాసములు, మంత్రయంత్ర తంత్రాదివిద్యలు, మోహన ఉచ్చాటనాది షట్క్రియలు, శైవ శక్తాగమములు, ఇతరములైన సాంఖ్యయోగాది మతములు గురుభక్తిలేని భ్రాంతిమయ జీవులకు నిష్ప్రయోజనములే అగుచున్నవి.

జప స్తపో వ్రతం తీర్థం యజ్ఞోదానం తథైవ చ ।

గురుతత్త్వ మవిజ్ఞాయ సర్వం వ్యర్థం భవేత్ప్రియే । 24

ప్రియమైన పార్వతీ! గురు స్వరూపమును గ్రహించక సాధకుడు చేయు జపము, తపస్సు, వ్రతము, తీర్థము, యజ్ఞము, దానము మొదలగునవి అన్నియు వ్యర్థములే యగుచున్నవి.

గురుబుద్ధ్యాఽఽత్మనో నాన్యత్ సత్యం సత్యం వరాననే ।

తల్లాభార్థం ప్రయత్నను కర్తవ్యశ్చ మనీషిభిః । 25

భవానీ! గురు మహిమను గ్రహించుటచేత ఆత్మకన్నను అన్యమైనది లేదనెడి అఖండ జ్ఞానము ప్రాప్తించుచున్నది. ఇది సత్యము. ముమ్మాటికి సత్యము. వివేకవంతులు అట్టిదానిని పొందుటకై సదా ప్రయత్నించవలెను.

గూఢా విద్యా జగన్మాయా దేహశ్చా జ్ఞానసంభవః ।
విజ్ఞానం యత్ప్రసాదేన గురుశబ్దేన కథ్యతే । 26

మాయచేత జగత్తు, అజ్ఞానముచేత దేహము కలుగుచున్నవి. ఎవని ప్రసాద మహిమచే ఈ జ్ఞానము ప్రాప్తించుచున్నదో అతడే గురువుగా చెప్పబడుచున్నాడు.

యదంఘ్రి కమల ద్వన్ద్వం ద్వన్ద్వతాప నివారకమ్ ।
తారకం భవసిన్ధోశ్చ తం గురుం ప్రణమామ్యహమ్ । 27

ఏ మహితాత్ముని చరణకమల ద్వంద్వము శీతోష్ణ సుఖదుఃఖాది ద్వంద్వములను నివారించుచున్నదో, సంసార సాగరమునుండి ఉద్ధరించుచున్నదో అట్టి గురుదేవునికి ప్రణామము అర్పించుచున్నాను.

దేహీ బ్రహ్మ భవేద్యస్మాత్ త్వత్కృపార్థం వదామితత్ ।
సర్వపాప విశుద్ధాత్మా శ్రీగురోః పాదసేవనాత్ । 28

ఏ గురుదేవుని పాదసేవనము వలన జీవుడు సర్వ పాపములనుండి విడివడి పరిశుద్ధుడగుచున్నాడో, పరబ్రహ్మమే యగుచున్నాడో, అట్టి రహస్యమగు పాదసేవనమును నీకు దయతో చెప్పుచున్నాను.

సర్వ తీర్థావగాహస్య సంప్రాప్నోతి ఫలం నరః ।
గురోః పాదోదకం పీత్వా శేషం శిరసి ధారయన్ । 29

గురువుయొక్క పాదతీర్థమును త్రాగి, శేషించిన తీర్థమును ఎవడు శిరమున ధరించుచున్నాడో అట్టి పుణ్యాత్ముడు సర్వతీర్థస్నాన ఫలమును పొందుచున్నాడు.

శోషణం పాపపఙ్కస్య దీపనం జ్ఞాన తేజసః ।
గురోః పాదోదకం సమ్యక్ సంసారార్ణవ తారకమ్ । 30

గురుపాద తీర్థము పాపమనెడి బురదను ఎండింప జేయును. ఆత్మజ్ఞానమును పెంపొందించును. భవసాగరమును దాటించును.

అజ్ఞాన మూలహరణం జన్మకర్మ నివారకమ్ ।
జ్ఞాన వైరాగ్య సిద్ధ్యర్థం గురోః పాదోదకం పిబేత్ । 31

అజ్ఞానమును అంతమొందించు నదియు, జన్మకర్మలను నివారించు నదియు, జ్ఞాన వైరాగ్యములను ప్రసాదించు నట్టిదియు నగు గురుపాద తీర్థమును పానము చేయవలెను.

గురు పాదోదకం పానం గురోరుచ్ఛిష్ట భోజనమ్ ।
గురుమూర్తి స్సదా ధ్యానం గురోర్నామ సదా జపః । 32

నిరంతరము గురుపాద తీర్థము పానముగను, గురువు భుజించగా మిగిలిన శేషమే భోజనముగను, సదా గురుమూర్తియే ధ్యానరూపముగను, గురునామమే జపముగను సాగుచుండవలెను.

స్వదేశికస్యైవ చ నామకీర్తనం భవేదనన్తస్య శివస్య కీర్తనమ్ ।
*స్వదేశికస్యైవ చ నామచిన్తనం భవేదనన్తస్య శివస్య చిన్తనమ్ ।*33

తన గురుదేవుని పవిత్ర నామము కీర్తించడమే అనంతుడగు పరమేశ్వరుని యొక్క కీర్తనమగును. గురునామమును ధ్యానించడమే అవ్యయుడైన మహేశ్వరుని నామమును ధ్యానించుట యగును.

యత్పాదామ్బుజ రేణుర్వైకోఽపి సంసారవారిధౌ ।
సేతుబన్ధాయతే నాథం దైశికం తముపాస్మహే । 34

ఏ గురుదేవుని యొక్క ఒకానొక పాదాంబుజపరాగము సంసార సాగరమునుదాటించుటలో నిశ్చయముగ వంతెనవలె ఉపకరించుచున్నాదో అట్టి రక్షకుడైన గురుదేవుని ఉపాసించుచున్నాను.

యదనుగ్రహమాత్రేణ శోకమోహౌ వినశ్యతః ।
తస్మై శ్రీ దేశికేంద్రాయ నమోఽస్తు పరమాత్మనే । 35

ఏ దేశికేంద్రుని అనుగ్రహముచేత శోకమోహాదులు నశించుచున్నవో అట్టి పరమాత్మ స్వరూపుడగు గురుదేవునికి ప్రణామము అర్పించుచున్నాను.

యస్మాదనుగ్రహం లబ్ధ్వా మహదజ్ఞాన ముత్సృజేత్ ।
తస్మై శ్రీ దేశికేంద్రాయ నమశ్చాభీష్ట సిద్ధయే । 36

ఎవని అనుగ్రహము ప్రాప్తించుటచేత గొప్పదియగు అజ్ఞానము విడువబడుచున్నదో అట్టి గురుదేవుని అభీష్టసిద్ధి కొరకు నమస్కరించుచున్నాను.

కాశీక్షేత్రం నివాసశ్చ జాహ్నవీ చరణోదకం ।
గురుర్విశ్వేశ్వర స్సాక్షాత్ తారకం బ్రహ్మ నిశ్చయః । 37

గురుదేవుడు వసించు ప్రదేశమే కాశీక్షేత్రము. గురుదేవుని పాదతీర్థమే గంగాజలము. గురుదేవుడే సాక్షాత్తు పరమేశ్వరుడు. గురుబోధయే కాశీలో విశ్వేశ్వరుడుపదేశించు ప్రణవ తారకము.

గురుసేవా గయా ప్రోక్తా దేహస్స్యాదక్షయో వటః ।
తత్పాదం విష్ణుపాదం స్యాత్ తత్ర దత్తమనస్తతమ్ । 38

గురుసేవయే గయాక్షేత్రము. గురుదేవుని దేహమే అక్షయ వటవృక్షము. గురుదేవుని పాదమే విష్ణుపాదము. అట్టి గురుదేవుని పాదమునందు సమర్పింపబడిన మనస్సు బ్రహ్మస్వరూపమే యగుచున్నది.

గురుమూర్తిం స్మరేన్నిత్యం గురోర్నామ సదా జపేత్ ।
గురోరాజ్ఞాం ప్రకుర్వీత గురోరన్య న్న భావయేత్ । 39

నిత్యము గురుదేవుని రూపమునే స్మరింపవలెను. గురుదేవుని నామమునే సదా జపించవలెను. గురుదేవుని యొక్క ఆజ్ఞను పాటించవలెను. గురువుకన్నను అన్యమైనదానిని భావించకూడదు.

గురువక్త్రే స్థితం బ్రహ్మ ప్రాప్యతే తత్ప్రసాదతః ।
గురోర్ధ్యానం సదా కుర్యాత్ పురుషం స్వైరిణీ యథా । 40

గురుముఖ కమలము నందు ప్రకాశించు బ్రహ్మజ్ఞానము గురుదేవుని అనుగ్రహమువలన ప్రాప్తమగును. స్వేచ్ఛావిహారిణి యగు వేశ్య సదా పరపురుషుని చింతించునట్లు శిష్యుడు గురుదేవుని ధ్యానమును సదా ఆచరించవలెను.

స్వాశ్రమం చ స్వజాతిం చ స్వకీర్తిం పుష్టి వర్ధనమ్ ।

ఏతత్సర్వం పరిత్యజ్య గురుమేవ సమాశ్రయేత్ । 41

తనయొక్క ఆశ్రమమును, తన జాతిని, తన కీర్తిని, ఐశ్వర్యమును, సమస్తమును త్యజించి గురువునే ఆశ్రయింపవలెను.

అనన్యాశ్చిన్తయన్తో యే సులభం పరమం సుఖమ్ ।

తస్మాత్సర్వ ప్రయత్నేన గురోరారాధనం కురు । 42

ఏ శిష్యులు అన్యచింతలు లేనివారై సదా గురుమూర్తినే ఆరాధించుచుందురో అట్టివారు ఉత్కృష్టమైన సుఖమును సులభముగ పొందుచున్నారు. కనుక సర్వ విధముల గురుదేవుని సేవింపుము.

గురువక్త్రే స్థితా విద్యా గురుభక్త్యా చ లభ్యతే ।

త్రైలోక్యే స్ఫుట వక్తారో దేవర్షి పితృమానవాః । 43

గురుదేవుని ముఖకమలము నందు శోభించు బ్రహ్మవిద్య గురుభక్తిచేతనే పొందబడుచున్నది. ఈ సత్యమును దేవఋషులు, పితృదేవతలు, మానవులు స్పష్టముగ చెప్పుచున్నారు.

గుకారశ్చాన్ధకారో హి రుకారస్తేజ ఉచ్యతే ।

అజ్ఞాన గ్రాసకం బ్రహ్మ గురురేవ న సంశయః । 44

" గు " అను అక్షరము అజ్ఞాన తిమిరము కాగా, "రు" అను అక్షరము జ్ఞాన తేజమై భాసించుచున్నది. అందుచేత గురుదేవుడు అజ్ఞానమును హరించు పరబ్రహ్మమే అయియున్నాడు. ఈ విషయమున సందియములేదు.

గుకార శ్చాంధకారస్తు రుకార స్తన్నిరోధకృత్ ।

అంధకార వినాశిత్వా ద్గురు రిత్యభి ధీయతే । 45

" గు " అను అక్షరము అంధకారము కాగా, "రు " అను అక్షరము దానిని విరోధించునదియై యున్నది. అజ్ఞానాంధకారమును పోగొట్టువాడు గురువని పిలువబడుచున్నాడు.

గుకారశ్చ గుణాతీతో రూపాతీతో రుకారకః ।

గుణరూప విహీనత్వా ద్గురు రిత్యభి ధీయతే । 46

"గు" అను అక్షరము గుణాతీత స్థితిని, "రు" అను అక్షరము నిరాకార స్థితిని తెలుపుచున్నవి. గుణరూప విహీనుడైనవాడు గురువని పిలువబడుచున్నాడు.

గుకారః ప్రథమో వర్ణః మాయాది గుణభాసకః ।

రుకారోఽస్తి పరం బ్రహ్మ మాయా భ్రాన్తి విమోచకం । 47

ప్రథమ అక్షరమైన "గు" కారము మాయాది త్రిగుణములను తెలియజేయు చుండగా, "రు" కారము మాయాభ్రాంతులను తొలగించునట్టి పరబ్రహ్మమై యున్నది.

ఏవం గురుపదం శ్రేష్ఠం దేవానామపి దుర్లభమ్ ।

హాహా హూహూ గణైశ్చైవ గన్ధర్వా ద్యైశ్చ పూజితమ్ । 48

ఈ విధమైన శ్రేష్ఠమగు గురుచరణములు దేవతలకు సైతము దుర్లభమైయున్నవి. హాహా హూహూ అను దేవతల చేతను, గంధర్వాదుల చేతను పూజింపబడుచున్నవి.

ధ్రువం తేషాం చ సర్వేషాం నాస్తి తత్త్వం గురోః పరమ్ ।

గురోరారాధనం కుర్యాత్ స్వజీవత్వం నివేదయేత్ । 49

సర్వులకును గురుదేవుని కన్నను అన్యమైన సత్యవస్తువు లేదు. ఇది నిశ్చయము. గురుసేవను సదా చేయవలెను. తన జీవితమునే నివేదనగా సమర్పించవలెను.

ఆసనం శయనం వస్త్రం వాహనం భూషణాదికమ్ ।

సాధకేన ప్రదాతవ్యం గురుసంతోష కారణమ్ । 50

ఆసనమును, శయ్యను, వస్త్రమును, వాహనమును, భూషణాదులను గురువును సంతోషపరచుటకుగాను సమర్పించవలెను.

కర్మణా మనసా వాచా సర్వదాఽఽరాధయే ద్గురుమ్ ।

దీర్ఘ దండం నమస్కృత్య నిర్లజ్జో గురుసన్నిధౌ । 51

కర్మచేతను, మనసు చేతను, వాక్కు చేతను అన్నివేళల యందు ఆరాధించవలెను. దీర్ఘముగా సాష్టాంగ దండ ప్రణామము చేసి, అభిమానమును వదలి చరించవలెను.

శరీర మింద్రియం ప్రాణమర్థ స్వజన బాన్ధవాన్ ।

ఆత్మదారాదికం సర్వం సద్గురుభ్యో నివేదయేత్ । 52

దేహమును, ఇంద్రియములను, ప్రాణమును, ధనమును, స్వజనులను, బంధువులను, కట్టుకొనిన వారిని సమస్తమును గురుదేవుని సేవలో వినియోగించవలెను.

గురురేకో జగత్సర్వం బ్రహ్మవిష్ణు శివాత్మకమ్ ।

గురోః పరతరం నాస్తి తస్మాత్సంపూజయే ద్గురుమ్ । 53

బ్రహ్మ విష్ణు శివాత్మకమగు ప్రపంచమంతయు ఒక్క గురుదేవుని స్వరూపమే అయి యున్నది. గురుదేవుని కంటెను అన్యమైన శ్రేష్ఠవస్తువు లేదు. కనుక గురుదేవుని పూజింపవలెను.

సర్వశ్రుతి శిరోరత్న విరాజిత పదాంబుజమ్ ।

వేదాంతార్థ ప్రవక్తారం తస్మా త్సంపూజయే ద్గురుమ్ । 54

సర్వోపనిషత్తులనెడి రత్నములచే ప్రకాశింపజేయబడిన చరణకమలములు గల వాడును, వేదాంతార్థములను ప్రవచించువాడును నగు గురుదేవుని ఆరాధించ వలెను.

యస్య స్మరణ మాత్రేణ జ్ఞాన ముత్పద్యతే స్వయమ్ ।

స ఏవ సర్వసంపత్తిః తస్మా త్సంపూజయే ద్గురుమ్ । 55

ఏ గురుదేవుని స్మరించుట చేత జ్ఞానము స్వయముగా ఉదయించుచున్నదో అట్టి గురువే సమస్త సంపదయై యున్నాడు. కనుక గురువును పూజించాలి.

కృమికోటిభి రావిష్టం దుర్గంధ మలమూత్రకమ్ ।

శ్లేష్మరక్తత్వ చామాంసై ర్నద్ధం చైతద్వరాననే । 56

ఓ పార్వతీ! ఈ దేహము క్రిములచే నిండియున్నది. దుర్గంధ భూయిష్టమగు మలమూత్రాదులచే కూడి యున్నది. శ్లేష్మ రక్త చర్మ మాంసాదులతో కప్పబడి యున్నది.

సంసార వృక్ష మారూఢాః పతన్తి నరకార్ణవే ।

యస్తా నుద్ధరతే సర్వాం స్తస్మై శ్రీ గురవేనమః । 57

ఎవరు సంసారవృక్షము నెక్కి, నరక సముద్రములో పడుచున్నారో అట్టివారి నందరిని పాప సాగరమునుండి ఉద్ధరించు గురుదేవునికి నమస్కారము.

గురుర్బ్రహ్మా గురుర్విష్ణు ర్గురుర్దేవో మహేశ్వరః ।
గురుస్సాక్షా త్పరబ్రహ్మ తస్మై శ్రీ గురవేనమః । 58

గురువే బ్రహ్మదేవుడు. గురువే విష్ణుదేవుడు. గురువే దేవదేవుడైన మహేశ్వరుడు. గురువే అవ్యక్త పరబ్రహ్మము. అట్టి గురుదేవునకు నమస్కృతులు.

అజ్ఞాన తిమిరాన్ధస్య జ్ఞానాంజన శలాకయా ।
చక్షురున్మీలితం యేన తస్మై శ్రీ గురవేనమః । 59

అవిద్య యనెడి చీకటిచే దృష్టి లోపించిన వానికి జ్ఞానమనెడి కాటుక పుల్లచే ఏ గురువు నేత్రములను తెరిపించి దృష్టిని ప్రసాదించునో అట్టి గురుదేవునకు వందనములు.

అఖండ మండలాకారం వ్యాప్తం యేన చరాచరం ।
తత్పదం దర్శితం యేన తస్మై శ్రీ గురవేనమః । 60

అఖండమై, మండలాకారమైన చరాచర ప్రపంచము ఎవనిచే పరివ్యాప్తమై యున్నదో అట్టి తత్పదము ఎవనిచేత దర్శింపబడెనో అట్టి సద్గురు దేవునకు నమస్కారము.

స్థావరం జంగమం వ్యాప్తం యత్కించి త్సచరాచరమ్ ।
త్వం పదం దర్శితం యేన తస్మై శ్రీ గురవేనమః । 61

స్థావర జంగమాత్మకమగు చరాచర ప్రపంచము ఏ కొంచెమైనను ఎవనిచేత వ్యాపింపబడి యున్నదో అట్టి "త్వం" పదము ఎవనిచేత దర్శింపబడెనో అట్టి సద్గురేంద్రునకు నమస్కారము.

చిన్మయ వ్యాపితం సర్వం త్రైలోక్యం స చరాచరమ్ ।
అసిత్వం దర్శితం యేన తస్మై శ్రీ గురవేనమః । 62

చరాచరములతో కూడా ముల్లోకములెల్లను ఏ చిద్రూప చైతన్యముచే వ్యాపింపబడియున్నదో అట్టి "అసి" పదము ఎవనిచేత దర్శింపబడెనో అట్టి గురుభాస్కరునకు ప్రణామములు.

నిమిషా న్నిమిషార్ధా ద్వా యద్వాక్యా ద్వై విముచ్యతే ।

స్వాత్మానం శివమాలోక్య తస్మై శ్రీ గురవేనమః । 63

ఏ గురుదేవుని యొక్క వాక్యము వలన నిముషకాలములోగాని లేదా అరనిముషములోగాని తన ఆత్మను పరమాత్మగా దర్శించి విముక్తి నొందుట జరుగుచున్నదో అట్టి గురుదేవునకు నమస్కారము.

చైతన్యం శాశ్వతం శాంతం వ్యోమాతీతం నిరంజనమ్ ।

నాదబిందు కళాతీతం తస్మై శ్రీ గురవేనమః । 64

చైతన్య రూపుడును, నిత్యుడును, శాంత స్వరూపుడును, గగనము నతిక్రమించిన వాడును, మలిన రహితుడును, నాదబిందు కళాతీతుడును అగు గురుదేవునికి నమస్కారము.

నిర్గుణం నిర్మలం శాంతం జంగమం స్థిరమేవ చ ।

వ్యాప్తం యేన జగత్సర్వం తస్మై శ్రీ గురవేనమః । 65

గుణరహితుడును,మలిన రహితుడును, శాంతుడును, స్థావర జంగమాత్మకమగు సమస్త ప్రపంచము ఎవనిచేత పరివ్యాప్తమై యున్నదో అట్టి గురుదేవునకు నమ -స్కారము.

న పితా న చమే మాతా న బన్ధు స్సచ దేవతా ।

సంసార మోహ నాశాయ తస్మై శ్రీ గురవేనమః । 66

గురువే తండ్రి ; తల్లి ; బంధువు; ఇష్టదైవము. సంసార మోహనాశము కొరకు అట్టి గురుదేవునకు నమస్కరించుచున్నాను.

యత్సత్త్వేన జగత్సత్త్వం యత్ప్రకాశేన భాతి తత్ ।

యదానన్దేన నన్దన్తి తస్మై శ్రీ గురవే నమః । 67

ఎవని ఉనికి వలన జగత్తు మనుగడను సాగించుచున్నదో, ఎవని ప్రకాశము నాధారముగా గొని సమస్త ప్రపంచముప్రకాశించుచున్నదో,ఎవని ఆనందము కారణముగా సర్వులు ఆనందము ననుభవించుచున్నారో అట్టి గురుదేవునకు వందనములు.

యస్మిన్ స్థిత మిదం సర్వం భాతి యద్భాన రూపతః ।
యత్ప్రీత్యా ప్రియం పుత్రాది తస్మై శ్రీ గురవేనమః । 68

ఎవని యందు ఈ సమస్త ప్రపంచము నిలిచియున్నదో, ఏ దివ్యప్రకాశము వలన జగత్తు భాసించుచున్నదో, ఎవనియందలి ప్రియత్వము వలన పుత్రాదులు ప్రియముగతెలియుచున్నారో అట్టి గురుమూర్తికి వందనములు.

యే నేదం దర్శితం తత్త్వం చిత్త చైత్యాదికం తథా ।
జాగ్రత్స్వప్న సుషుప్త్యాది తస్మై శ్రీ గురవేనమః । 69

చిత్తము, సంకల్ప వికల్పాదులు, అవస్థాత్రయము మొదలగునవి ఏ గురుమూర్తిచే తెలుపబడినవో అట్టి సద్గురు దేవునకు వందనములు.

యస్య జ్ఞానమిదం విశ్వం సదృశ్యం భిన్నభేదతః ।
సదేక రూప రూపాయ తస్మై శ్రీ గురవేనమః । 70

ఈ సమస్త ప్రపంచము ఎవనియొక్క జ్ఞానస్వరూపమో, ఎవడు భిన్నత్వము తెలియనివాడై అద్వయ సత్తా స్వరూపుడై భాసించుచున్నాడో అట్టి గురుదేవునకు ప్రణామములు.

యస్య జ్ఞాతం మతం తస్య మతం యస్య న వేద సః ।
అనన్య భావ భావాయ తస్మై శ్రీ గురవేనమః । 71

ఎవని సంకల్పముచే ఈ విశ్వము గోచరించుచున్నదో అట్టి విశ్వమును తానే గాంచలేకపోయిన అద్వితీయ పరమాత్మయగు గురుమూర్తికి వందనములు.

యస్మై కారణ రూపాయ కార్యరూపేణ భాతి యత్ ।
కార్యకారణ రూపాయ తస్మై శ్రీ గురవేనమః । 72

కారణ స్వరూపుడగు ఏ దివ్యాత్ముని కొఱకు కార్యరూపమగు ఈ జగత్తు ప్రకాశించుచున్నదో కార్యకారణ స్వరూపుడగు అట్టి గురుమూర్తికి నమస్కృతులు.

నానా రూప మిదం విశ్వం న కేనాప్యస్తి భిన్నతా ।
కార్య కారణ రూపాయ తస్మై శ్రీ గురవేనమః । 73

అనేక విధములుగ గోచరించు ఈ సమస్త ప్రపంచము ఏ కారణముచే పరమాత్మ కంటెను అన్యముగాదో అట్టి కార్యకారణ రూపుడగు పరమాత్మకు వందనములు.

జ్ఞానశక్తి సమారూఢ తత్త్వమాలా విభూషిణే।

భుక్తి ముక్తి ప్రదాత్రేచ తస్మై శ్రీ గురవేనమః। 74

జ్ఞానశక్తితో కూడినవాడును, వేదాంతార్థము అనెడి మాలను ధరించిన వాడును, భుక్తి ముక్తులను ప్రసాదించువాడును అగు గురుమూర్తికి నమస్కృతులు.

అనేక జన్మ సంప్రాప్త కర్మబంధ విదాహినే।

జ్ఞానానల ప్రభావేన తస్మై శ్రీ గురవేనమః। 75

అనేక జన్మార్జితమగు కర్మబంధములు ఏ జ్ఞానాగ్ని ప్రభావముచే దగ్ధమగుచున్నవో అట్టి జ్ఞానానల స్వరూపుడగు గురుదేవునకు వందనములు.

శోషణం భవసింధోశ్చ దీపనం క్షర సంపదాం।

గురోః పాదోదకం యస్య తస్మై శ్రీ గురవేనమః। 76

ఏ గురుమూర్తి యొక్క పాదతీర్థము సంసార సాగరమును ఎండింపజేయు చున్నదో, క్షరమగు సంపదలను అక్షయముగ వృద్ధి చేయుచున్నదో అట్టి మహిమాన్వితుడగు గురుదేవునకు వందనములు.

న గురో రధికం తత్త్వం న గురో రధికం తపః।

న గురో రధికం జ్ఞానం తస్మై శ్రీ గురవేనమః। 77

గురుదేవుని కంటెను సత్యవస్తువు మరొకటిలేదు. గురువుకు మించిన తపస్సులేదు. గురువును మించిన జ్ఞానములేదు. అట్టి గురుదేవునకు వందనములు.

మన్నాథః శ్రీ జగన్నాథో మద్గురుః శ్రీ జగద్గురుః।

మమాఽఽత్మా సర్వభూతాత్మా తస్మై శ్రీ గురవేనమః। 78

నా ప్రభువగు గురుదేవుడే లోక ప్రభువు. నా గురుదేవుడే ప్రపంచమునకు సద్గురువు. నాలోని ఆత్మయే సర్వభూతములలోని అంతరాత్మ. సర్వభూతాంతరాత్ముడగు గురుమూర్తికి వందనములు.

గురురాది రనాదిశ్చ గురుః పరమదైవతమ్ ।

గురుమంత్ర సమోనాస్తి తస్మై శ్రీ గురవేనమః । 79

సకలమునకు కారణమైన గురుమూర్తి తనకు ఏ కారణము లేనివాడై యున్నాడు. గురువే పరమదైవము. గురు మంత్రమునకు సమానమగు మంత్రములేదు. అట్టి గురుదేవునకు ప్రణామములు.

ఏక ఏవ పరో బన్దు ర్విషమే సముపస్థితే ।

గురు స్సకల ధర్మాత్మా తస్మై శ్రీ గురవేనమః । 80

విషమ పరిస్థితి ఆసన్నమగుచుండగా మనలను రక్షించు ఏకైక బంధువు గురుదేవుడే. గురుమూర్తి సకల ధర్మాత్మ స్వరూపుడు. అట్టి గురుదేవునకు వందనములు.

గురుమధ్యే స్థితం విశ్వం విశ్వమధ్యే స్థితో గురుః ।

గురుర్విశ్వం న చాన్యోఽస్తి తస్మై శ్రీ గురవేనమః । 81

ఈ ప్రపంచము గురుదేవుని యందే యున్నది. ప్రపంచము నందు ఉన్నది గురుమూర్తియే. కనుక విశ్వరూపమంతయు గురుస్వరూపము కంటెను అన్యము గాదు. అట్టి గురుదేవునకు వందనములు.

భవారణ్య ప్రవిష్టస్య దిఙ్మోహ భ్రాన్త చేతసః ।

యేన సందర్శితః పన్థాః తస్మై శ్రీ గురవేనమః । 82

సంసారమనెడి అరణ్యములో ప్రవేశించి దిక్కులు తెలియక అలమటించు భ్రమ జీవులకు ఏ దివ్యాత్మునిచే మార్గము దర్శింపబడెనో అట్టి గురుమూర్తికి వందనములు.

తాపత్రయాగ్ని తప్తానా మశాంత ప్రాణినాం ముదే ।

గురురేవ పరా గంగా తస్మై శ్రీ గురవేనమః । 83

తాపత్రయము అనెడి అగ్నిచే తపించి, శాంతిని కోల్పోయిన జీవుల హృదయాలు చల్లబడుటకు గంగానదిలాంటి వాడగు గురుదేవునకు వందనములు.

అజ్ఞానేనాహినా గ్రస్తాః ప్రాణినస్తా న్ చికిత్సకః ।

విద్యా స్వరూపో భగవాన్ తస్మై శ్రీ గురవేనమః । 84

అజ్ఞాన మనెడి కాలసర్పముచే కాటువేయబడినజీవులకు గురుమూర్తి చికిత్స చేయు భిషగ్వరుడై యున్నాడు. కనుక అతడు జ్ఞానరూపుడగు భగవానుడు. అట్టి గురుదేవునకు నమస్కృతులు.

హేతవే జగతామేవ సంసారార్ణవ సేతవే ।

ప్రభవే సర్వ విద్యానాం శంభవే గురవేనమః । 85

సమస్త జగత్తునకు కారణమైనవాడు, సంసార సాగరమునకు వారధి వంటివాడు, సమస్త విద్యలకు పుట్టుకయైనవాడే నగు శుభకరుడగు గురుమూర్తికి ప్రణతులు.

ధ్యానమూలం గురోర్మూర్తిః పూజామూలం గురోః పదం ।

మంత్రమూలం గురోర్వాక్యం ముక్తిమూలం గురోః కృపా । 86

గురుదేవుడే ధ్యానమునందు ధ్యేయరూపుడు. పూజయందు గురుదేవుని చరణములే అర్చనకు మూర్తులు. గురుదేవుని వాక్యమే జపమునకు ఆలంబనము. గురుకృపయే మోక్షమునకు కారణమగుచున్నది.

సప్త సాగర పర్యన్త తీర్థస్నానఫలం తు యత్ ।

గురోః పాదోద బిందోశ్చ సహస్రాంశేన తత్ఫలమ్ । 87

ఏడు సముద్రములలో స్నానమాచరించుట వలన లభించు ఫలము గురుదేవుని పవిత్ర చరణతీర్థములోని ఒక బొట్టులో వెయ్యవవంతుకు సమానము.

శివే రుష్టే గురుస్త్రాతా గురౌ రుష్టే న కశ్చన ।

లబ్ధ్వా కులగురుం సమ్య ద్గురుమేవ సమాశ్రయేత్ । 88

శివుడు కోపించినచో గురువు మనలను రక్షించును. గురువు కోపించినచో రక్షించువాడు మరొకడు లేడు. కులగురువును పొందినవారు జ్ఞానగురువు నాశ్రయించాలి.

మధులుబ్ధో యథా భృంగః పుష్పాత్పుష్పాన్తరం వ్రజేత్ ।

జ్ఞాన లుబ్ధ స్తథా శిష్యో గురోర్గుర్వన్తరం వ్రజేత్ । 89

మకరందము నందు ఆసక్తిగల తుమ్మెద ఒక పుష్పమును ఆస్వాదించిన పిదప మరొక పుష్పము వద్దకు వెళ్ళునట్లు, జ్ఞానాభిలాషి యగు ముముక్షువు కులగురువును త్యజించి జ్ఞానగురువు నాశ్రయించాలి.

వందే గురుపద ద్వంద్వం వాఙ్మనోఽతీత గోచరం ।

శ్వేత రక్త ప్రభాభిన్నం శివ శక్త్యాత్మకం పరమ్ । 90

వాక్కునకు, మనస్సునకు అతీతమగు జ్ఞానమునకు తెలియునవియు, తెలుపు ఎఱుపు వర్ణ శోభితమైనవియు, శివశక్తులతో గూడిన ప్రభావము గలవియు నగు గురుదేవుని పాదపద్మ యుగళమునకు నమస్కారము.

గుకారం చ గుణాతీతం రుకారం రూప వర్జితమ్ ।

గుణాతీత మరూపం చ యోదద్యాత్స గురుస్స్మృతః । 91

" గు " కారము గుణాతీత స్థితిని "రు" కారము అరూప స్థితిని తెలుపుచున్నవి. గుణాతీత అరూప స్థితిని ఎవడు ప్రసాదించునో అట్టి గురుదేవుని స్మరించు చున్నాను.

అత్రి నేత్ర శ్శివ స్సాక్షాత్ ద్విబాహుశ్చ హరిస్స్మృతః ।

యోఽచతుర్వదనో బ్రహ్మ శ్రీ గురుః కథితః ప్రియే । 92

పార్వతీ! ఎవడు మూడు కన్నులు లేని సాక్షాత్తు ఈశ్వరుడుగను, రెండు చేతులు గల విష్ణుదేవుడుగను, నాలుగు ముఖములు లేని బ్రహ్మదేవుడుగను స్తుతింపబడెనో అట్టివాడే గురువుగ కీర్తించబడియున్నాడు.

అయం మయాంజలి ర్బద్ధో దయా సాగర సిద్ధయే ।

యదను గ్రహతో జంతుః చిత్ర సంసార ముక్తి భాక్ । 93

ఎవని అనుగ్రహము వలన జీవుడు విచిత్రమగు సంసారము నుండి విడివడి తరించుచున్నాడో అట్టి దయాసముద్రుడగు గురుదేవుని కృపకై నమస్కరించుచున్నాను.

శ్రీ గురోః పరమం రూపం వివేక చక్షు రగ్రతః ।

మందభాగ్యా న పశ్యన్తి అంధా స్సూర్యోదయం యథా । 94

వివేకమనెడి నేత్రము గలవాడు శ్రీ గురుదేవుని రూపమును ప్రత్యక్షముగ దర్శించుచున్నాడు. పుణ్యహీనులగు మందమతులు గ్రుడ్డివాడు సూర్యోదయమును గాంచలేని విధముగ గురు మహిమను గాంచలేకున్నారు.

కులానాం కుల కోటీనాం తారక స్తత్ర తత్క్షణాత్ ।

అతస్తం సద్గురుం జ్ఞాత్వా త్రికాల మభివాదయేత్ । 95

ప్రణవరూపుడగు గురుమూర్తి తన సన్నిధిలో యున్నవారిని, తననాశ్రయించి దూరముగ యున్నవారిని వెంటనే తరింపజేయువాడై యున్నాడు. అందువలన గురువైభవము నెరిగి త్రికాలములందు గురువుకు నమస్కరించవలెను.

శ్రీనాథ చరణ ద్వంద్వం యస్యాం దిశి విరాజితే ।

తస్యాం దిశి నమస్కుర్యాత్ భక్త్యా ప్రతిదినం ప్రియే । 96

పార్వతీ! జ్ఞానస్వరూపుడగు గురుదేవుని యొక్క చరణ కమల యుగళము ఏ దిక్కునందు ప్రకాశించుచున్నదో ఆ దిక్కుయందు భక్తితో నిత్యము నమస్కరింపవలెను.

సాష్టాంగ ప్రణిపాతేన స్తువన్నిత్యం గురుం భజేత్ ।

భజనాత్ స్థైర్య మాప్నోతి స్వస్వరూప మయో భవేత్ । 97

సాష్టాంగ నమస్కారముచేత గురుదేవుని నిత్యము స్మరిస్తూ భజించాలి. అట్టి గురుస్మరణ వలన స్థైర్యము కలుగును, స్వస్వరూపస్థితి ప్రాప్తించును.

దోర్భ్యాం పద్భ్యాం చ జానుభ్యా మురసా శిరసా దృశా ।

మనసా వచసా చేతి ప్రణమోఽష్టాంగ ఉచ్యతే । 98

చేతులంచే, పాదములంచే, మోకాళ్ళచే, వక్షస్థలముచే, శిరస్సుచే, నేత్రముచే, మనస్సుచే, వాక్కుచే, చేయునట్టి నమస్కారమును సాష్టాంగ నమస్కారము అందురు.

తస్యై దిశే సతత మంజలి రేష నిత్యం

ప్రక్షిప్యతాం ముఖరితైర్మధురైః ప్రసూనైః

జాగర్తి యత్ర భగవాన్ గురుచక్రవర్తీ

విశ్వస్థితి ప్రళయ నాటక నిత్యసాక్షీ । 99

విశ్వస్థితి లయాదులనెడి నాటకమునకు నిత్యసాక్షియై భాసించు గురుచక్రవర్తి ఏ దిశయందు మేల్కొని యున్నాడో అట్టి దివ్యాత్మునితో గూడియున్న దిక్కు కొరకు

తియ్యని శబ్దములతో గూడిన స్తోత్రములతోను, పరిమళమును వెదజల్లు పుష్పములతోను అంజలి సమర్పించబడుగాక !

అభ్యాసైః కిము దీర్ఘకాల విమలై ర్వ్యాధి ప్రదైర్దుష్కరైః
ప్రాణాయామ శతై రనేక కరణై ర్దుఃఖాత్మకై ర్దుర్జయైః
యస్మిన్నభ్యుదితే వినశ్యతి బలీవాయు స్స్వయం తత్క్షణాత్
ప్రాప్తుం తత్సహజ స్వభావ మనిశం సేవేత చైకం గురుమ్ । 100

ప్రాణాయామాది సాధనలు దీర్ఘకాలం మాచరించదగినవి. అప్పుడుగాని చిత్త శుద్ధిని ప్రసాదించవు. మార్గము తప్పినచో భయంకర వ్యాధులకు గురిచేయును. మనో మాలిన్యమును త్వరగా పోగొట్టలేవు. కానీ జ్ఞానము లభించినచో ఇవన్నియు సాధించి పొందే ప్రయోజన మేమున్నది? గురు సన్నిధిలో జ్ఞానోదయము కలుగగనే చిత్త చాంచల్యమునకు కారణమగు ప్రాణవాయువు వెంటనే నిరోధింపబడుచున్నది. చిత్తము ఆత్మయందు విలీనమగుచున్నది. ఇట్టి స్థితిని ప్రాప్తింప జేయు సచ్చిదానంద స్వరూపుడగు గురుదేవుని ఆశ్రయించి సేవించవలెను.

జ్ఞానం వినా ముక్తి పదం లభ్యతే గురుభక్తితః ।
గురో స్సమానతో నాన్యత్సాధనం గురుమార్గినామ్ । 101

శాస్త్రజ్ఞానము లేకపోయినను కేవలము గురుభక్తి వలననే ముక్తి లభించుచున్నది. కనుక గురుమార్గములో చరించువారికి గురుభక్తి కన్నను అన్యమగు సాధన లేదు.

యస్మాత్పరతరం నాస్తి నేతి నేతీతి వైశ్రుతిః ।
మనసా వచసా చైవ సత్యమారాధ యే ద్గురుమ్ । 102

గురుదేవుని కంటెను ఉత్కృష్టమైనది లేదు–లేదు అని "నేతి–నేతి" వాక్యము ద్వారా వేదము తెలుపుచున్నది. కనుక మనస్సుచేత, వాక్కుచేతను సత్యరూపుడగు గురుదేవుని ఆరాధించవలెను.

గురోః కృపా ప్రసాదేన బ్రహ్మ విష్ణు మహేశ్వరాః ।
సామర్థ్య మభజన్సర్వే సృష్టిస్థిత్యంత కర్మణి । 103

గురుదేవుని కరుణా ప్రసాద మహిమచేత త్రిమూర్తులు సృష్టి స్థితి లయాదులు చేయుటకు వలసిన సామర్థ్యమును పొందిరి.

దేవ కిన్నెర గంధర్వాః పితృయక్షాస్తు తుంబురుః ।
మునయోఽపి న జానన్తి గురుశుశ్రూషణే విధిమ్ । 104

దేవతలు, కిన్నరులు, గంధర్వులు, పితరులు, యక్షులు, తుంబుర నారదాది మునులు కూడా గురువుని సేవించు విధానమును సంపూర్ణముగ తెలియజాలరు.

తార్కికాశ్ఛాందసాశ్చైవ దైవజ్ఞాః కర్మఠాః ప్రియే ।
లౌకికాస్తే న జానన్తి గురుతత్త్వం నిరాకులమ్ । 105

పార్వతీ! తార్కికులు, వేదాధ్యయనము చేయువారు, జ్యోతిష్కులు, కర్మిష్ఠులు మొదలైన వారందరు లౌకికజ్ఞానము గలవారే కనుక సంశయ రహితమగు గురుదేవుని స్వరూపమును తెలియజాలరు.

మహాహంకారగర్వేణ తపో విద్యా బలేన చ ।
భ్రమన్తి చాస్మిన్ సంసారే ఘటీయన్త్రం యథా పునః । 106

తపోవిద్యాబలముచేతను, గొప్పదగు అహంకారము చేతను గూడియున్న మనుజులు సంసార మనెడి కూపమునందు ఏతమువలె మరల మరల ప్రవేశించుచు రాకపోకల మధ్య తిరుగుచున్నారు.

యజ్ఞినోఽపి న ముక్తాస్స్యుః న ముక్తా యోగిన స్తథా ।
తాపసా అపి నో ముక్తా గురుతత్త్వా త్పరాఙ్ముఖాః । 107

గురుదేవుని తత్త్వజ్ఞానము నుండి వేరైనవారు యాజ్ఞికులైనను ముక్తిని పొందలేరు. యోగీశ్వరులైనను మోక్షమును పొందలేరు. తాపసులైనను తరించలేరు.

న ముక్తాస్తు చ గన్ధర్వాః పితృయక్షాస్తు చారణాః ।
ఋషయ స్సిద్ధ దేవాద్యా గురుసేవా పరాఙ్ముఖాః । 108

గురుసేవకు దూరులైనవారు గంధర్వులైనను, పితృదేవతలైనను, యక్షులైనను, చారణులైనను, ఋషులైనను, సిద్ధులైనను, దేవతలైనను ముక్తిని పొందజాలరు.

మొదటి అధ్యాయము సమాప్తము.

రెండవ అధ్యాయము
ధ్యాన వైభవము

ధ్యానం శృణు మహాదేవి సర్వానంద ప్రదాయకమ్ ।
సర్వ సౌఖ్యకరం చైవ భుక్తి ముక్తి ప్రదాయకమ్ । 109

పార్వతీ! సర్వులకు ఆనందము నొసగునదియు, సమస్త సౌఖ్యములను ప్రసాదించునదియు, భుక్తిముక్తుల నొసగునదియునైన సద్గురు ధ్యానమును గూర్చి వినుము.

శ్రీ మత్పరం బ్రహ్మ గురుం స్మరామి
శ్రీ మత్పరం బ్రహ్మ గురుం భజామి
శ్రీ మత్పరం బ్రహ్మ గురుం వదామి
శ్రీ మత్పరం బ్రహ్మ గురుం నమామి । 110

జ్ఞానరూపుడు, పరబ్రహ్మమగు గురుదేవుని స్మరించుచున్నాను. దివ్యరూపుడు, పరబ్రహ్మమగు గురువర్యుని భజించుచున్నాను. చైతన్యరూపుడు, పరబ్రహ్మమగు గురుమూర్తిని చెప్పుచున్నాను. అద్వయ స్వరూపుడు, పరబ్రహ్మమగు గురుచంద్రుని నమస్కరించుచున్నాను.

బ్రహ్మానందం పరమ సుఖదం కేవలం జ్ఞానమూర్తిం
ద్వంద్వాతీతం గగన సదృశం తత్త్వమస్యాది లక్ష్యం
ఏకం నిత్యం విమల మచలం సర్వధీ సాక్షిభూతం
భావాతీతం త్రిగుణ రహితం సద్గురుం తం నమామి । 111

బ్రహ్మానందమయుడు, నిత్యసుఖప్రదాత, కేవలము జ్ఞానమయుడు, ద్వంద్వాతీతుడు, ఆకాశ సమానుడు, తత్త్వమస్యాది మహావాక్యముల లక్ష్యార్థరూపుడు, అద్వితీయుడు,

నిత్యుడు, నిర్మలుడు, చలన రహితుడు, సర్వభూతముల బుద్ధికి సాక్షియైనవాడు, భావాతీతుడు, గుణరహితుడు నైన సద్గురుదేవుని నమస్కరించుచున్నాను.

హృదంబుజే కర్ణిక మధ్య సంస్థే సింహాసనే సంస్థిత దివ్యమూర్తిమ్ ।

ధ్యాయేద్గురుం చంద్రకలా ప్రకాశం సచ్చిత్సుఖాభీష్టవరం దధానమ్ ॥112

హృదయ పద్మమునందలి కర్ణిక మధ్యనున్న సింహాసనము నందు చక్కగా ఆసీనుడై యున్న ప్రకాశరూపుడు, చంద్రరేఖవలె కాంతిమంతుడు, సచ్చిదానంద స్వరూపుడు, కోరినవరముల నొసగువాడు నైన సద్గురుదేవుని ధ్యానించవలెను.

శ్వేతాంబరం శ్వేత విలేపపుష్పం ముక్తా విభూషం ముదితం ద్వినేత్రమ్ ।

వామాంక పీఠస్థిత దివ్యశక్తిం మందస్మితం పూర్ణకృపా నిధానమ్ ।   113

తెల్లని వస్త్రమును ధరించినవాడు, శ్వేతపుష్పములను, గంధమును ధరించిన వాడు, ముత్యాలహారముగలవాడు, ముదితుడు, దయా జ్ఞానములనెడి రెండు నేత్రములు గలవాడు, వామాంక పీఠమున ఆసీనమైయున్న దివ్యశక్తిని కలిగి యున్న ఈశ్వర స్వరూపుడు, మందస్మితుడు, పూర్ణదయాళువు నగు సద్గురు దేవుని నమస్కరింతును:

ఆనంద మానందకరం ప్రసన్నం జ్ఞాన స్వరూపం నిజబోధయుక్తమ్ ।

యోగీంద్రమీడ్యం భవరోగవైద్యం శ్రీ మద్గురుం నిత్యమహం నమామి । 114

ఆనంద స్వరూపుడు, ఆనంద ప్రదాత, ప్రసన్నుడు, జ్ఞానరూపుడు, సత్యజ్ఞాన యుతుడు, యోగీంద్రుడు, సర్వసంస్తుతుడు, సంసారవ్యాధికి వైద్యుడు యైన సద్గురుదేవుని సదా నేను నమస్కరింతును.

వన్దే గురూణాం చరణారవిన్దే సందర్శిత స్వాత్మ సుఖావబోధే ।

జనస్య యే జాంగలికాయమానే సంసార హాలాహల మోహశాన్త్యై । 115

జీవులయొక్క సంసారమనే కాలకూట విషము యొక్క మోహమును పోగొట్టుటలో శ్రీ గురుదేవుని చరణ కమలములు విషవైద్యుని వలె యున్నవి. ఆత్మ యొక్క ఆనంద స్వరూపమును బోధించు జ్ఞానమును కలిగియున్నవి. అట్టి గురుదేవుల పాదపద్మములకు నమస్కరించుచున్నాను

యస్మి న్సృష్టి స్థితి ధ్వంస నిగ్రహాను గ్రహాత్మకం ।

కృత్యం పంచవిధం శశ్వద్భాసతే తం గురుం భజేత్ । 116

ఏ మహాత్ముని యందు సృష్టి స్థితి లయాదులు, నిగ్రహానుగ్రహములు అనెడి పంచశక్తులు సదా భాసించుచుండునో అట్టి గురుదేవుని సదా భజింతును.

పాదాబ్జే సర్వసంసార దావకాలానలం స్వకే ।

బ్రహ్మ రంధ్రే స్థితాం భోజ మధ్యస్థం చంద్రమండలమ్ । 117

తన పాదపద్మమునందు సమస్త సంసార దుఃఖములను భస్మమొనర్చు దావమను మహాభయంకరమైన అగ్నిగలవాడును, సహస్రారపద్మము యొక్క మధ్య భాసించు చంద్రమండల స్వరూపుడును అగు సద్గురుదేవుని భజించవలెను.

అకథాదిత్రి రేఖాబ్జే సహస్రదళ మండలే ।

హంస పార్శ్వ త్రికోణేచ స్మరే త్తన్మ ధ్యగం గురుమ్ । 118

"అ" కారాది అచ్చులు ఒకరేఖగను, "క" కారాది హల్లులు రెండవ రేఖగను, "థ" కారాది హల్లులు మూడవరేఖగను గల త్రిరేఖ పద్మమునందు వసించువాడును, సహస్రార చక్రమునందు హంసకు ప్రక్కనత్రికూట స్థానమున జ్యోతి రూపుడై భాసించు గురుదేవుని స్మరింపవలెను.

నిత్యం శుద్ధం నిరాభాసం నిరాకారం నిరంజనం ।

నిత్యబోధం చిదానందం గురుంబ్రహ్మ నమామ్యహమ్ । 119

నిత్యుడు, శుద్ధుడు, నిరాభాసుడు, నిరాకారుడు, నిరంజనుడు, నిత్యజ్ఞాన స్వరూపుడు, చిదానందరూపుడు, బ్రహ్మస్వరూపుడైన గురుదేవుని నమస్కరింతును.

నకల భువన సృష్టిః కల్పితాశేష సృష్టిః
నిఖిల నిగమ దృష్టి స్సత్పదార్థైక సృష్టిః

అతద్గణ పరమేష్టిః సత్పదార్థైక దృష్టిః
భవగుణ పరమేష్టి ర్మోక్ష మార్గైక దృష్టిః 120

శ్రీ గురుదేవుని దివ్యదృష్టి అమోఘమైనది అది సమస్త లోకములను సృష్టించును. సమస్త వస్తువులను కల్పించి చిత్రించును. సమస్త వేదములను దర్శించును. సత్య వస్తువునే సదా సర్వత్ర వీక్షించును. అసత్య వస్తువులకు వేరైన విషయమునందు ప్రీతి గల్గియుండును.పరబ్రహ్మమునే దర్శించుచుండును. సంసార విషయములకు విలక్షణ మైనది; మోక్షమార్గము నందే ఆసక్తి కలది.

సకల భువన రంగ స్థాపనా స్తంభ యష్టిః
స కరుణ రస వృష్టిః తత్త్వమాలా సమష్టిః
సకల సమయ సృష్టిః సచ్చిదానంద దృష్టిః
నివసతు మయి నిత్యం శ్రీ గురోర్దివ్య దృష్టిః 121

శ్రీ గురుదేవుని దివ్యదృష్టి సమస్తలోకము లనెడి గొప్ప రంగస్థలము యొక్క నిర్మాణమునందు ఆధారస్తంభము. దయారసములో కూడినది. వేదాంత ప్రబోధ ప్రవాహము గలది; సర్వకాలములను సృష్టించునది; సచ్చిదానంద దృష్టి గలది. అట్టి సద్గురుదేవుని దివ్యదృష్టి సదా నాయందు నిలుచుగాక!

నగురోరధికం నగురోరధికం నగురోరధికం నగురోరధికం ।
శివశాసనతః శివశాసనతః శివశాసనతః శివశాసనతః । 122

ఈశ్వరాజ్ఞ వలన గురుదేవుని కంటె అధికమైనది లేదు. శివాజ్ఞ వలన గురుమూర్తి కంటె ఉత్కృష్టమైనది లేదు. శివాను శాసనము వలన గురువర్యుని కంటే గొప్పది లేదు. పరమేశ్వరుని ఆజ్ఞ వలన సద్గురుదేవుని కంటె ఉత్తమమైనది లేదు.

ఇదమేవ శివం ఇదమేవ శివం ఇదమేవ శివం ఇదమేవ శివం ।
హరిశాసనతో హరిశాసనతో హరిశాసనతో హరిశాసనతః । 123

విష్ణుదేవుని ఆజ్ఞవలన గురువే శుభము. హరి యాజ్ఞవలన గురుదేవుడే శుభకరము నారాయణుని ఆజ్ఞవలన సద్గురువే శుభతరము. శ్రీ హరి శాసనము వలన గురువర్యుడే శుభతమము.

విదితం విదితం విదితం విదితం విజనం విజనం విజనం విజనం ।
విధిశాసనతో విధిశాసనతో విధిశాసనతో విధిశాసనతః । 124

బ్రహ్మదేవుని ఆజ్ఞవలన ఏకాంతమగు గురురూపము తెలిసెను. విరించి ఆజ్ఞవలన నిర్మలమగు గురుతత్త్వము బోధపడెను.సృష్టికర్త శాసనముచే అద్వయమగు గురు స్వరూపము తెలియబడెను. కమలాసనుని కరుణచే గురుమహిమ దర్శింప బడెను.

ఏవం విధం గురుం ధ్యాత్వా జ్ఞానముత్పద్యతే స్వయం ।

తదా గురూపదేశేన ముక్తోఽహ మితి భావయేత్ । 125

ఈ విధముగా గురువును ధ్యానించుట చేత స్వయముగా జ్ఞానము కలుగుచున్నది. అప్పుడు గురుదేవుని ఉపదేశము చేత నేను ముక్తుడనైతిని అనిభావింపవలెను.

గురూపదిష్ట మార్గేణ మనశ్శుద్ధిం తు కారయేత్ ।

అనిత్యం ఖండయేత్సర్వం యత్కించిదాత్మ గోచరమ్ । 126

గురుదేవుని బోధ ననుసరించి మనస్సును శుద్ధిచేసుకోవాలి. ద్వైతము కొంచెము తెలిసినను అనిత్యమగు దానిని ఖండించాలి.

జ్ఞేయం సర్వం ప్రతీతం చ జ్ఞానం చ మన ఉచ్యతే ।

జ్ఞానం జ్ఞేయం సమం కుర్యాన్నాన్యః పన్థా ద్వితీయకః । 127

తెలియబడునది, తెలుసుకొనునది అను ఈ రెండును మనస్సేయని గ్రహించాలి. కనుక జ్ఞాన జ్ఞేయములను ఒకటిగనే దర్శించాలి. సత్యదర్శనమునకు ఇదియే ఏకైక మార్గము. అనన్యమార్గము.

కిమత్ర బహునోక్తేన శాస్త్ర కోటి శతైరపి ।

దుర్లభా చిత్త విశ్రాన్తిః వినా గురుకృపాం పరామ్ । 128

ఈ నిర్విషయ ధ్యాన విషయమును గూర్చి అధికముగ ప్రసంగించి ప్రయోజనమేమి? గురుకృప లేనిదే మనసు పరమాత్మ యందు లయించి శాంతించుట దుర్లభము.

కరుణాఖడ్గ పాతేన ఛిత్వాపాశాష్టకం శిశోః ।

సమ్యగానంద జనకః సద్గురుః సోఽభిధీయతే । 129

ఏ దివ్యాత్ముడు బిడ్డయగు శిష్యుని యొక్క అష్టకష్టము లనెడి పాశములను తన దయ యనెడి ఖడ్గముచే ఖండించి నిత్యానందమును ప్రసాదించునో అతడే నిజ గురువని కీర్తించబడినాడు.

ఏవం శ్రుత్వా మహాదేవి గురునిందాం కరోతి యః ।

సయాతి నరకాన్ ఘోరాన్ యావచ్చన్ద్రదివాకరౌ । 130

పార్వతీ దేవి! ఏ దౌర్భాగ్యుడు గురుదేవుని వైభవమును అంకించియు గురునిందకు పాల్పడుచున్నాడో అట్టి క్రూరుడు సూర్యచంద్రు లున్నంత వరకు ఘోరమగు నరక లోకమున పడియుండును.

యావత్కల్పాంతకో దేహ స్తావ ద్దేవి గురుం స్మరేత్ ।
గురులోపో న కర్తవ్యః స్వచ్ఛన్దో యది వా భవేత్ ।   131

దేవీ! ఈ దేహమున్నంత వరకు జన్మ జన్మలకు గురుదేవుని స్మరించుట మరువకూడదు. గురుభక్తి యందు లోపము జరుగకూడదు.

హుంకారేణ న వక్తవ్యం ప్రాజ్ఞ శ్శిష్యైః కదాచన ।
గురోరగ్రే న వక్తవ్య మసత్యం తు కదాచన ।   132

గురుదేవుని ఎదుట హూంకరించి కోపమును ప్రదర్శించకూడదు. ఎప్పుడూ అబద్ధము చెప్పకూడదు.

గురుం త్వం కృత్య హుం కృత్య గురుసాన్నిధ్య భాషణః
అరణ్యే నిర్జలే దేశే సంభవేద్బ్రహ్మ రాక్షసః ।   133

గురుదేవుని "నీవు" అని సంబోధించి పలుకువాడు, గురువు ఎదుట కోపమును ప్రదర్శించువాడు నీళ్ళులేని అరణ్యమున బ్రహ్మరాక్షసియై జన్మించును.

అద్వైతం భావయేన్నిత్యం సర్వావస్థాసు సర్వదా।
కదాచిదపి నో కుర్యాదద్వైతం గురు సన్నిధౌ ।   134

నిత్యమైన అద్వైతమును సర్వ అవస్థలయందును భావించాలి. గురుదేవుని సన్నిధిలో ఒకప్పుడు కూడా అద్వైతమును ప్రదర్శించరాదు.

దృశ్య విస్మృతి పర్యన్తం కుర్యాద్గురు పదార్చనం ।
తాదృశస్యైవ కైవల్యం న చ తద్వ్యతిరేకిణః ।   135

గురుదేవుని చరణసేవనము ప్రపంచము స్మృతి నుండి పోవు వరకు చేయవలెను. అట్టి పరాభక్తి కలిగిన వానికే మోక్షము లభించును. గురుభక్తి లేనివానికి మోక్షము లభించదు.

అపి సంపూర్ణతత్త్వజ్ఞో గురుత్యాగీ భవేద్యదా ।
భవత్యేవ హి తస్యాన్తకాలే విక్షేప ముత్కటమ్ ।   136

సంపూర్ణ తత్త్వజ్ఞానము కలిగి యున్నను గురుభక్తి లేనివానికి మరణ కాలము నందు గొప్ప మోహమును పొంది దుర్గతిని అనుభవించును.

గురుకార్యం న లంఘేత నా పృష్ట్వా కార్యమాచరేత్
న హ్యుత్తిష్ఠే ద్దిశేఽనత్వా గురుసద్భావ శోభితః । 137

గురుదేవుని యందు సద్భక్తితో మెలగువాడు గురుకార్యమును ఉల్లంఘించ కూడదు. గురువును అడుగకుండా ఏకార్యమును చేయరాదు. నిద్ర లేవగనే గురుదేవుడున్న దిక్కును గాంచి నమస్కరించాలి.

గురౌ సతి స్వయం దేవి! పరేషాం తు కదాచన ।
ఉపదేశం న కుర్యాద్ది తదా చేద్రాక్షసో భవేత్ । 138

దేవీ! పార్వతీ! గురువుండగనే శిష్యుడు ఉపదేశము చేయరాదు. అలా చేసినచో రాక్షస జన్మ లభించును.

న గురోరాశ్రమే కుర్యాద్దుష్పానం పరిసర్పణం ।
దీక్షావ్యాఖ్యా ప్రభుత్వాది గురోరాజ్ఞాం న కారయేత్ । 139

గురుదేవుని ఆశ్రమములో చెడుపానములు చేయకూడదు. వ్యర్థముగా తిరుగ కూడదు. దీక్షలు ఇవ్వకూడదు. స్వేచ్ఛగా వ్యాఖ్యలు చేయకూడదు. అధికారములు చెలాయించకూడదు. గురువు పేరుతో తాను ఆజ్ఞలు జారీ చేయకూడదు.

నోపాశ్రయం చ పర్యంకం న చ పాదప్రసారణం ।
నాంగ భోగాధికం కుర్యాన్న లీలామపరామపి । 140

గురు సన్నిధిలో ఆనుకొని కూర్చోకూడదు. ఆశ్రమములో మంచము పీఠ పరుండరాదు. కాళ్ళు జాచి కూర్చోకూడదు. దేహమును పట్టించు కొనుట, పాదముల నొత్తించు కొనుట మొదలగు కార్యములు చేయకూడదు.

గురూణాం సదసద్వాఽపి యదుక్తం తన్న లంఘయేత్ ।
కుర్వన్నాజ్ఞాం దివా రాత్రౌ దాసవన్నివ సద్గురౌ । 141

మంచి చెడులను గూర్చి ఆలోచించక గురువు యొక్క ఆజ్ఞను పాటించవలెను. గురువు యొక్క ఆజ్ఞను పాలించుచు రాత్రింబవళ్ళు దాసుని వలె చరించవలెను.

అదత్తం న గురోర్ద్రవ్య ముపభుంజీత కర్హిచిత్ ।
దత్తం చ రంకవద్గ్రాహ్యం ప్రాణోఽప్యేతేన లభ్యతే । 142

గురువు ప్రసాదించని ధనమును అనుభవించ కూడదు. గురువు అనుగ్రహించిన ద్రవ్యమును దాసుడువలె గ్రహించవలెను. అలా గ్రహించుటచేత ఆత్మరక్షణము కలుగుచున్నది.

పాదుకాసన శయ్యాది గురుణా యదభీష్టితమ్ ।
నమస్కుర్వీత తత్సర్వం పాదాభ్యాం న స్పృశేత్క్వచిత్ । 143

గురుదేవునికి ఇష్టమైన పాదుకలను, ఆసనాదులను, శయ్యాదులను నమస్కరింపవలెను. పొరపాటుగ నైనను వాటిని పాదముంచే తాకరాదు.

గచ్ఛతః పృష్ఠతో గచ్ఛేత్ గురుచ్ఛాయాం న లంఘయేత్ ।
నోల్బణం ధారయే ద్వేషం నాలంకారాం స్తతోల్బణాన్ । 144

గురువునకు వెనుక నడువలెను. గురుదేవుని నీడను దాటి పోకూడదు. బాహ్య వేషాలకు ప్రాముఖ్యము నీయరాదు. అధికములగు అలంకారములను ధరించకూడదు.

గురునిందాకరం దృష్ట్వా ధావయేదథ వాసయేత్ ।
స్థానం వా తత్పరిత్యాజ్యం జిహ్వాచ్ఛేదాక్షమో యది । 145

ఎవరైనను గురువును నిందించినచో అతని మాటను ఖండించవలెను. అలా చేయుటకు అసమర్థుడైనచో వానిని దూరముగా పంపవలెను. లేదా దూరముగా వెళ్ళగొట్టవలెను. అదియు వీలుగానిచో అట్టి దుష్టునికి తానే దూరముగా వెళ్ళవలెను.

నోచ్ఛిష్టం కస్య చిద్దేయం గురోరాజ్ఞాం న చ త్యజేత్ ।
కృత్స్న ముచ్ఛిష్ట మాదాయ హవిరివ భక్షయే త్స్వయం । 146

గురువు భుజించి అనుగ్రహించిన ప్రసాదమును అన్యులకు ఇవ్వకూడదు. గురువు యొక్క ఆజ్ఞను త్యజించ కూడదు. గురువు ప్రసాదించిన భుక్తశేషమును హవిస్సువలె తానే ఆరగించవలెను.

నా నృతం నా ప్రియం చైవ న గర్వం నాపి వా బహు ।
న నియోగపరం బ్రూయాద్గురో రాజ్ఞాం విభావయేత్ । 147

అసత్యమును పలుకరాదు. అప్రియమైన వాక్యమును చెప్పకూడదు. గర్వముతో కూడిన పలుకును పలుకకూడదు. అధికముగా ప్రసంగము చేయకూడదు. గురు దేవుని ఆజ్ఞనే పాటించుచుండ వలెను.

ప్రభో దేవ కులేశానాం స్వామిన్రాజన్ కులేశ్వర ।
ఇతి సంబోధనైర్భీతో గురుభావేన సర్వదా । 148

దేవాదిదేవా ! భగవాన్! స్వామీ! ప్రభో! కులపతీ! అని గురుదేవుని సంబోధించుచు సదా గురుభక్తితో మెలగవలెను.

మునిభిః పన్నగైర్వాపి సురైర్వా శాపితో యది ।
కాలమృత్యు భయాద్వాపి గురుస్సంత్రాతి పార్వతి । 149

దేవీ! మునుంచేత, నాగుంచేత, సురుంచేత శపింపబడినను, తుదకు మృత్యు భయము నుండి కూడా గురుదేవుడు శిష్యుని రక్షించు చున్నాడు.

అశక్తాహి సురాద్యాశ్చ హ్యశక్తా మునయ స్తథా ।
గురుశాపేన పన్నస్య రక్షణాయ చ కుత్ర చిత్ । 150

గురువు యొక్క శాపమునకు గురియైన వానిని రక్షించుటలో దేవతలు అసమర్థులగుచున్నారు. మహర్షులు కూడా అశక్తులగుచున్నారు.

మన్త్రరాజమిదం దేవి గురురిత్యక్షర ద్వయమ్ ।
స్మృతివేద పురాణానాం సారమేవ న సంశయః । 151

ఓ పార్వతీ! "గురు" అనే ఈ రెండు అక్షరముల మంత్రము అన్ని మంత్రముల కంటెను ఉత్కృష్టమైనది. స్మృతుల కన్నను, శ్రుతుల కన్నను, పురాణముల కన్నను శ్రేష్ఠమైనది యనుటలో సందేహము లేదు.

సత్కారమాన పూజార్థం దణ్డకాషాయ ధారణః ।
స సన్న్యాసీ న వక్తవ్య స్సన్న్యాసీ జ్ఞానతత్పరః । 152

జ్ఞానము నందు ఆసక్తిగలవాడు సన్యాసి యగుచున్నాడు. తనకు సత్కారములు లభించునవియు, పూజలు లభించునవియు, గౌరవములు ప్రాప్తించునవియు భావించి దండ కాషాయములను ధరించువాడు సన్యాసి గానేరడు.

విజానన్తి మహావాక్యం గురోశ్చరణ సేవయా ।
తేవై సన్న్యాసినః ప్రోక్తా ఇతరే వేషధారిణః । 153

గురుదేవుని చరణకమల సేవనము ద్వారా ఎవరు మహావాక్యము యొక్క జ్ఞానమును గ్రహించు చున్నారో వారే సన్యాసులు. వేషధారులు సన్యాసులు కారు.

నిత్యం బ్రహ్మ నిరాకారం నిర్గుణం బోధయేత్పరం ।
భాసయన్బ్రహ్మ భావం చ దీపో దీపాంతరం యథా । 154

దీపము తాను వెలుగుతూ ఇతర వస్తువులను కూడా ప్రకాశింప చేయునట్లు గురువైన వాడు తాను బ్రహ్మభావమున ప్రకాశిస్తూ నిత్యము, నిరాకారము, నిర్గుణము నైన పరబ్రహ్మమును ఇతరులకు బోధించవలెను.

గురుప్రసాదతః స్వాత్మన్యాత్మారామ నిరీక్షణాత్ ।
సమతా ముక్తి మార్గేణ స్వాత్మజ్ఞానం ప్రవర్తతే । 155

గురుదేవుని అనుగ్రహము వలన ఆత్మసందర్శనము లభించును. ఆత్మ సాక్షాత్కారము వలన సమత్వము కలుగును. ముక్తి ప్రాప్తించును. బ్రహ్మజ్ఞానము లభించును.

ఆ బ్రహ్మస్తమ్బ పర్యన్తం పరమాత్మ స్వరూపకమ్ ।
స్థావరం జంగమం చైవ ప్రణమామి జగన్మయమ్ । 156

బ్రహ్మమొదలుకొని తృణము వరకు పరమాత్మ స్వరూపము గలదియు, చరాచరాత్మకమైన ప్రపంచ స్వరూపము గలదియు నగు గురుదేవుని స్వరూపమునకు నమస్కరించుచున్నాను.

వన్దేఽహం సచ్చిదానందం భావాతీతం జగద్గురుమ్ ।
నిత్యం పూర్ణం నిరాకారం నిర్గుణం స్వాత్మ సంస్థితమ్ । 157

సచ్చిదానంద స్వరూపుడు, భావాతీతుడు, నిత్యుడు, పరిపూర్ణుడు, నిరాకారుడు, నిర్గుణుడు, ఆత్మస్థితుడు నగు గురుదేవునికి నమస్కరించుచున్నాను.

పరాత్పరతరం ధ్యాయే న్నిత్య మానందకారకం ।
హృదయాకాశ మధ్యస్థం శుద్ధస్ఫటిక సన్నిభమ్ । 158

నిత్యుడు, ఆనందప్రదాత, హృదయాకాశమున శోభిల్లువాడు, నిర్మల స్ఫటిక మణితుల్యుడు, పరాత్పరుడు నైన గురుదేవుని సదా ధ్యానించవలెను.

స్ఫటికే స్ఫాటికం రూపం దర్పణే దర్పణో యథా ।
తథాఽఽత్మని చిదాకార మానందం సోఽహ మిత్యుత । 159

శుద్ధమగు స్ఫటికము నందు మరియొక శుద్ధ స్ఫటికము యొక్క రూపము కలిసి పోవునట్లు, పరిశుద్ధమగు దర్పణము నందు మరియొక పరిశుద్ధ దర్పణము ఏకమగునట్లు ఆత్మయందు ఆనంద స్వరూపమైన పరమాత్మ స్వరూపము ఏకమగుచున్నది. ఆ పరమాత్మయే నేను యనెడి అఖండా ద్వైత జ్ఞానము కలుగుచున్నది.

అంగుష్ఠ మాత్రం పురుషం ధ్యాయేచ్చ చిన్మయం హృది ।
తత్ర స్ఫురతి యో భావః శృణు తత్కథయామి తే । 160

హృదయ కమలమున అంగుష్ఠమాత్రుడు, చిన్మయుడునైన గురుదేవుని ధ్యానించవలెను. హృదయ పద్మమున ఏ పరమాత్మ జ్ఞానము ప్రకాశించునో దానిని గూర్చి చెప్పుచున్నాను.

అజోఽహ మమరోఽహం చ అనాది నిధనో హ్యహం ।
అవికార శ్చిదానందో హ్యణీయాన్మహతో మహాన్ । 161

నేను పుట్టుక లేనివాడను. చావు లేనివాడను. ఆద్యంతములు లేనివాడను. అవికారుడను. చిదానంద స్వరూపుడను. మిక్కిలి సూక్ష్మరూపుడను. మహత్తు కన్నను మహిమ గలవాడను.

అపూర్వ మపరం నిత్యం స్వయం జ్యోతి ర్నిరామయం ।
విరజం పరమాకాశం ధ్రువ మానంద మవ్యయం । 162

తనకు ముందు మరొకటి లేనిదియు, వెనుక వేరొకటి ఉండనిదియు, నిత్యమైనదియు, స్వప్రకాశమైనదియు, నిరామయమైనదియు, విరజమును, గొప్పదైన ఆకాశమైనదియు, నిశ్చయమైనదియు, అవ్యయానంద స్వరూపమైనదియు నేనే అని ఎరుగుము.

అగోచరం తథాఽగమ్యం నామరూప వివర్జితమ్ ।
నిశ్శబ్దం తు విజానీయా త్స్వభావాద్బ్రహ్మ పార్వతి । 163

పార్వతీ! గురుబ్రహ్మ స్వరూపము అగోచరమైనది. అగమ్యమైనది. నామ రూపములకు విలక్షణమైనది. శబ్దాతీతమైనది. దీనిని విచారించి గ్రహించవలెను.

యథా గన్ధస్వభావత్వం కర్పూర కుసుమాదిషు ।
శీతోష్ణత్వ స్వభావత్వం తథా బ్రహ్మణి శాశ్వతమ్ । 164

కర్పూరము, కుసుమము మొదలైన వానియందు సుగంధము ఎలా స్వభావమో మరియు వేడి చల్లదనము లెట్లు స్వభావములో అలాగే పరబ్రహ్మము నందు నిత్యత్వము స్వభావమై యున్నది.

యథా నిజస్వభావేన కుండలే కటకాదయః ।

సువర్ణత్వేన తిష్ఠన్తి తథాఽహం బ్రహ్మ శాశ్వతమ్ । 165

కుండలములు, కడియములు స్వభావముచేత ఎలా సువర్ణమై భాసించుచున్నవో అలాగే నేను సర్వదా భాజించు పరబ్రహ్మమునై యున్నాను.

స్వయం తథా విధో భూత్వా స్థాతవ్యం యత్ర కుత్ర చిత్ ।

కీటో భృంగ ఇవ ధ్యానాద్యథా భవతి తాదృశః । 166

భ్రమరమును గూర్చియే చింతించుట వలన కీటకము భ్రమర రూపమును బొందునట్లు, గురుబ్రహ్మమునే ధ్యానించుట వలన తానే పరబ్రహ్మమై శోభిల్లును.

గురుధ్యానం తథాకృత్వా స్వయం బ్రహ్మమయో భవేత్ ।

పిండే పదే తథారూపే ముక్తాస్తే నాత్ర సంశయః । 167

ఈ విధమైన గురుదేవుని ధ్యానము నవలంబించి శిష్యుడు ముక్తుడై తరించును. అలాగే పిండము నుండి, పదము నుండి, రూపము నుండి ,విముక్తుడై విరాజిల్లుననుటలో సందేహము లేదు.

పార్వత్యువాచ :–

పిండం కిం తు మహాదేవ పదం కిం సముదాహృతమ్ ।

రూపాతీతం చ రూపం కిం ఏతదాఖ్యాహి శంకర । 168

పార్వతి పలికెను :–

మహాదేవా ! పిండమనగా నేమి ? పదమనగా నేమి? రూపమెయ్యది? శంకరా! రూపాతీత మెయ్యది? ఈ విషయములను నాకు తెలుపుము.

శ్రీ మహాదేవ ఉవాచ :–

పిండం కుండలినీ శక్తిః పదం హంస ముదాహృతమ్ ।

రూపం బిందురితి జ్ఞేయం రూపాతీతం నిరంజనమ్ । 169

శ్రీ మహాదేవుడు పలికెను:-

పిండమనగా కుండలినీ శక్తి. పద మనునది హంసయని చెప్పబడినది. రూపమనగా బిందువు. రూపాతీతమైనది నిరంజన స్వరూపము.

పిండే ముక్తాః పదే ముక్తా రూపే ముక్తా వరాననే ।
రూపాతీ తేతు యే ముక్తాస్తే ముక్తా నాత్రసంశయః । 170

ఎవరు కుండలినీశక్తి ద్వారా ముక్తులైరో , ఎవరు హంసతత్త్వమునందు ముక్తిని బడసిరో, ఎవరు బిందువునందు ముక్తిని పొందిరో, ఎవరు నిరంజన స్వరూపమున ముక్తులైరో వారందరు సర్వోపద్రవ రహితస్థితి నుండి విడివడి తరించిరి అనుటలో సందియము లేదు.

గురుధ్యానేనైవ నిత్యం దేహీ బ్రహ్మమయో భవేత్ ।
స్థితశ్చ యత్ర కుత్రాపి ముక్తోఽసౌ నాత్ర సంశయః । 171

సదా గురుధ్యానము చేయువాడు బ్రహ్మమయు డగుచున్నాడు. అతడు ఎచ్చట యుండినను ముక్తుడే. ఈ విషయములో సందేహము లేదు.

జ్ఞానం వైరాగ్య మైశ్వర్యం యశశ్శ్రీ స్సముదాహృతం ।
షడ్గుణైశ్వర్య యుక్తోహి భగవాన్ శ్రీ గురుః ప్రియే । 172

పార్వతీ! జ్ఞానము, వైరాగ్యము, ఐశ్వర్యము, కీర్తి, శ్రీ మరియు పూర్ణత్వము - ఈ షడ్గుణైశ్వర్య సంపన్నుడగు భగవానుడు గురుదేవుడే.

గురుశ్శివో గురుర్దేవో గురుర్బంధు శ్శరీరిణాం ।
గురురాత్మా గురుర్జీవో గురోరన్యన్న విద్యతే । 173

సర్వప్రాణులకు గురువే శివుడు. గురువే దేవుడు. గురువే బంధువు. గురువే ఆత్మ. గురువే జీవుడు. గురువు కన్యమైన దేదియును లేదు.

ఏకాకీ నిస్పృహశ్శాన్త శ్చింతాసూయా వివర్జితః ।
బాల్యభావేన యో భాతి బ్రహ్మజ్ఞానీ స ఉచ్యతే । 174

ఏ పరమపురుషుడు ఏకాకియై, స్పృహ లేనివాడై, శాన్తరూపుడై, దుఃఖము అసూయ లేనివాడై , బాలునివలె ప్రకాశించుచుండునో అట్టి మహాత్ముడు బ్రహ్మజ్ఞాని యని చెప్పబడుచున్నాడు.

న సుఖం వేదశాస్త్రేషు న సుఖం మన్త్ర యన్త్రకే ।

గురోః ప్రసాదాదన్యత్ర సుఖం నాస్తి మహీతలే । 175

వేదశాస్త్రములం యందు సుఖములేదు. మంత్రయంత్రముల యందు సుఖములేదు. ఈ ప్రపంచమున గురువు అనుగ్రహమునకు అన్యముగా ఎచ్చటను సుఖము లేదు.

చార్వాక వైష్ణవమతే సుఖం ప్రాభాకరే న హి ।

గురోః పాదాంతికే యద్వత్ సుఖం వేదాన్త సమ్మతమ్ । 176

చార్వాక వైష్ణవమతము లందును, పూర్వమీమాంస యందును సుఖములేదు. వేదాంత సమ్మతమైన నిర్మలానందము గురుచరణ సన్నిధియందే లభించును.

న తత్సుఖం సురేంద్రస్య న సుఖం చక్రవర్తినాం ।

యత్సుఖం వీతరాగస్య మునే రేకాంత వాసినః । 177

ఏ నిత్యసుఖము విరాగియై ఏకాంతవాసియగు మహర్షికి లభించునో అట్టి సుఖము ఇంద్రునకు లేదు. చక్రవర్తికి లేదు.

నిత్యం బ్రహ్మరసం పీత్వా తృప్తోయః పరమాత్మని ।

ఇంద్రం చ మన్యతే రంకం నృపాణాం తత్ర కా కథా । 178

ఏ మహాత్ముడు నిత్య బ్రహ్మానంద రసపాన మత్తుడై పరమాత్మయందు సంతృప్తిని పొందుచున్నాడో అట్టి మహితాత్ముడు మహేంద్రుని కూడా దరిద్రుడుగా భావించుచున్నాడు. ఇక రాజుల విషయము వేరుగా చెప్పవలెనా?

యతః పరమకైవల్యం గురుమార్గేణ వైభవేత్ ।

గురుభక్తిరతః కార్యా సర్వదా మోక్ష కాంక్షిభిః । 179

గురుమార్గమను సమసరించువారికి ఉత్తమమగు మోక్షము లభించుచున్నది. అందువలన మోక్షమును కాంక్షించువారు గురుభక్తిని చేయవలెను.

ఏక ఏవాద్వితీయోఽహం గురువాక్యేన నిశ్చితః ।
ఏవ మభ్యస్యతా నిత్యం న సేవ్యం వై వనాంతరమ్ । 180

గురుప్రబోధముచే నేను అద్వితీయ బ్రహ్మమునే అనెడి నిశ్చయజ్ఞానము కలిగెను. ఇట్టి అద్వైత స్థితిని అభ్యసించువారు వనాంతరమునకు వెళ్ళవలసిన అవసరము లేదుగదా!

అభ్యాసా న్నిమిషేణైవ సమాధి మధిగచ్ఛతి ।
ఆజన్మ జనితం పాపం తత్ క్షణాదేవ నశ్యతి । 181

అద్వైత స్థితిని అభ్యసించుటచేత నిముషకాలములో సమాధి లభించుచున్నది. ఆ స్థితిలో అనేక జన్మార్జిత పాపము నశించుచున్నది.

కిమావాహన మవ్యక్తే వ్యాపకే కిం విసర్జనమ్ ।
అమూర్తే చ కథం పూజా కథం ధ్యానం నిరామయే । 182

అవ్యక్తమగు పరమాత్మను ఎలా ఆవాహనము చేయాలి? సర్వగతుడైన పరమాత్మను ఎలా విసర్జించాలి? నిరాకారుడైన వానిని అర్చించుట ఎలాగు ? నిరామయుడైన పరమాత్మను ఎలా ధ్యానించాలి?

గురుర్విష్ణు స్సత్త్వమయో రాజసశ్చతు రాననః ।
తామసో రుద్ర రూపేణ సృజత్యవతి హన్తి చ । 183

గురుదేవుడే రజోగుణముగల బ్రహ్మదేవుడై జగత్తును సృష్టించుచున్నాడు. సత్త్వగుణముగల విష్ణుదేవుడై రక్షించుచున్నాడు. తమోగుణము గల రుద్రుడై సంహరించుచున్నాడు.

స్వయం బ్రహ్మమయో భూత్వా తత్పరఞ్చావలోకయేత్ ।
పరాత్పర తరం నాన్యత్ సర్వగం తన్నిరామయమ్ । 184

తాను బ్రహ్మమయమై సర్వ శ్రేష్ఠమైన పరమాత్మను తనయందే దర్శించగలుగును. పరవిద్యకంటె లేక పరమాత్మకంటె శ్రేష్ఠమైనది మరియొకటి లేదు. అది సర్వగతమైనది. నిరాధారమైనది.

తస్యావలోకనం ప్రాప్య సర్వసంగ వివర్జితః ।
ఏకాకీ నిస్స్పృహశ్శాన్త స్స్థాతవ్యం తత్ప్రసాదతః । 185

పరమాత్మ జ్ఞానమును పొంది, సర్వసంగ వివర్జితుడై, అద్వయుడై, స్పృహలేనివాడై, శాంతరూపుడై, గురుదేవుని అనుగ్రహముచేత స్వస్థుడై యుండవలెను.

లబ్ధం వాఽథ న లబ్ధం వా స్వల్పం వా బహుళం తథా ।
నిష్కామేనైవ భోక్తవ్యం సదా సన్తుష్ట మానసః । 186

పరమాత్మ దర్శనము పొందినవాడు సంతుష్టమానసు డగుచున్నాడు. తాను ఆప్తకాముడు. అందుచేత ఎక్కువ లభించినను తక్కువ లభించినను ఒకే విధముగా భుజించును.

సర్వజ్ఞ పదమిత్యాహు ర్దేహీ సర్వమయోభువి ।
సదాఽఽనందః సదా శాంతో రమతే యత్ర కుత్ర చిత్ । 187

సదానంద స్వరూపమై, నిత్యశాంతిరూపమై, సర్వత్ర వ్యాపించినదియై యున్న ఆత్మయే తానుగా తెలిసికొనుటయే సర్వజ్ఞత్వమని చెప్పుచున్నారు.

యత్రైవ తిష్ఠతే సోఽపి స దేశః పుణ్యభాజనః ।
ముక్తస్య లక్షణం దేవి తవాగ్రే కథితం మయా । 188

సర్వజ్ఞుడైన ఆత్మవిదుడు వసించు ప్రదేశము పుణ్యస్థలియై యున్నది. పార్వతీ ! ముక్తపురుషుని యొక్క లక్షణమును నేను నీకు చెప్పితిని.

ఉపదేశ స్త్వయం దేవి గురుమార్గేణ ముక్తిదః ।
గురుభక్తిః తథాఽత్యంతా కర్తవ్యా వై మనీషిభిః । 189

పార్వతీ ! ఈ ఆత్మజ్ఞానము గురుకరుణచే పొందబడి ముక్తిని ప్రసాదించుచున్నది. వివేకవంతులు గురుభక్తిని ముఖ్య కర్తవ్యముగా గుర్తించాలి.

నిత్యయుక్తాశ్రయ స్సర్వ వేదకృత్సర్వ వేదకృత్ ।
స్వపర జ్ఞానదాతా చ తం వందే గురుమీశ్వరమ్ । 190

ఏ మహాత్ముడు నిత్యుడైన పరమాత్మలో కూడిన యోగమును ఆశ్రయించినవాడై, సర్వవేదములను, సమస్తజ్ఞానమును ఉపదేశించువాడై, తనయొక్క, పరమాత్మ యొక్కజ్ఞానమును అనుగ్రహించువాడై యున్నాడో అట్టి గురుదేవుని నమస్కరించును.

యద్యప్యధీతా నిగమాష్షడంగా ఆగమాః ప్రియే ।
అధ్యాత్మాదీని శాస్త్రాణి జ్ఞానం నాస్తి గురుం వినా । 191

చతుర్వేదములను అధ్యయనము చేసినను, షడంగములను చదివినను, ఆగమములను పరిశీలించినను, అధ్యాత్మ రామాయణము మొదలైన గ్రంథములను పఠించినను గురువుయొక్క అనుగ్రహమునకు దూరుడైన వానికి జ్ఞానము లభించదు.

శివపూజారతో వాఽపి విష్ణుపూజారతోఽథవా ।

గురుతత్త్వ విహీనశ్చే త్తత్సర్వం వ్యర్థమేవహి । 192

శివుని పూజించువాడైనను, విష్ణుదేవుని పూజించువాడైనను గురువు అనుగ్రహము లేనిదే సర్వసాధనలు విఫలమగును. ఆత్మజ్ఞానము లభించదు.

శివస్వరూప మజ్ఞాత్వా శివపూజా కృతాయది ।

సా పూజా నామమాత్రం స్యా చ్చిత్రదీప ఇవప్రియే। 193

పార్వతీ! శివస్వరూపమును తెలిసికొనక శివపూజ చేసినచో అది చిత్రము నందు దీపము వలె నామమాత్రముగ నుండును.

సర్వం స్యాత్సఫలం కర్మ గురు దీక్షా ప్రభావతః ।

గురులాభా త్సర్వలాభో గురు హీనస్తు బాలిశః । 194

గురుదీక్ష యొక్క మహిమచేత సమస్త కర్మలు సఫలమగును. గురువు లభించిన సర్వము లభించును. గురువు లేనివాడు అజ్ఞాని యగుచున్నాడు.

గురుహీనః పశుః కీటః పతంగో వక్తుమర్హతి ।

శివరూపం స్వరూపంచ న జానాతి యతస్స్వయమ్ । 195

గురుహీనుడు పశుతుల్యుడగుచున్నాడు. కీటకముగా, పక్షిగా చెప్పబడుచున్నాడు. అతడు శివు నెరుగడు. జీవుని ఎరుగడు.

తస్మాత్సర్వ ప్రయత్నేన సర్వసంగ వివర్జితః ।

విహాయ శాస్త్ర జాలాని గురుమేవ సమాశ్రయేత్ । 196

కనుక సర్వప్రయత్నముల చేత సర్వసంగముల నుండి విడివడి, శాస్త్ర జాలమును వదలి గురుదేవుని ఆశ్రయించవలెను.

నిరస్త సర్వ సందేహా ఏకీకృత్య సుదర్శనం ।

రహస్యం యో దర్శయతి భజామి గురుమీశ్వరమ్ । 197

సర్వసంశయములను పోగొట్టి, అద్వయ స్వరూపమైన, వేదాంతసారమైన ఆత్మ సందర్శనమును అనుగ్రహించుచున్నాడో శివరూపుడైన అట్టి గురుదేవుని భజించుచున్నాను.

జ్ఞానహీనో గురుస్త్యాజ్యో మిథ్యావాదీ విడమ్బకః ।

స్వవిశ్రాన్తిం న జానాతి పరశాన్తిం కరోతి కిమ్ । 198

ఆత్మజ్ఞానము లేనివాడు, కపట వచనములు పలుకువాడు, బాహ్యవేషమును ధరించువాడు నగు గురువును త్యజించాలి. అతడు ఆత్మయందు విశ్రమించుట ఎరుగడు. ఇతరులకు శాంతిని ఎలా ప్రసాదించగలడు?

శిలాయాః కిం పరజ్ఞానం శిలాసంఘ ప్రతారణే ।

స్వయం తర్తుం న జానాతి పరం నిస్తారయేత్కథమ్ । 199

జ్ఞానహీనుడు శిలవంటివాడు. అట్టి పాషాణరూపుడు అజ్ఞానులైన మరికొన్ని శిలలను తరింపజేయునా? తాను తరించుటయే తెలియనివాడు పరులను ఎలా తరింపచేయగలడు?

న వన్దనీయాస్తే కష్టం దర్శనాద్భ్రాన్తి కారకాః ।

వర్జయేత్తాన్గురూన్ దూరే ధీరస్య తు సమాశ్రయేత్ । 200

చూడగనే భ్రమలు కల్పించు గురువులు వందనీయులు కారు. అట్టివారిని త్యజించి ధీరులైన గురువులను ఆశ్రయించాలి.

పాషండినః పాపరతా నాస్తికా భేద బుద్ధయః ।

స్త్రీ లంపటా దురాచారాః కృతఘ్నా బకవృత్తయః । 201

పాషండులు, పాపాత్ములు, నాస్తికులు, భేదబుద్ధులు, స్త్రీలంపటులు, దురాచారులు, కృతఘ్నులు, బకధ్యానము చేయువారు -----వీరంతా త్యాజ్యులే.

కర్మభ్రష్టాః క్షమానష్టా నింద్యతర్కైశ్చ వాదినః ।

కామినః క్రోధినశ్చైవ హింస్రాశ్చండాశ్శఠా స్తథా! । 202

కర్మభ్రష్టులు, ఓర్పులేనివారు, కుతర్కవాదములు చేయువారు, కాముకులు, కోపము గలవాడు, హింసకు అలవాటుపడినవారు, కఠినాత్ములు, అపకారులు – వీరుకూడా త్యాజ్యులే.

జ్ఞానలుప్తా న కర్తవ్యా మహాపాపా స్తథాప్రియే ।
ఏభ్యో భిన్నో గురుస్సేవ్య ఏకభక్త్యా విచార్య చ ।   203

ప్రియమైన పార్వతీ! అజ్ఞానులు, పాపులయిన వీరు గురువులుగా ఎన్నుకోదగిన వారు కారు. వీరికి విలక్షణుడై ఆత్మజ్ఞానముగల గురుదేవుని విచారించి గ్రహించాలి. అట్టి గురువునే సేవించాలి.

శిష్యాదన్యత్ర దేవేశి న వదేద్యస్య కస్య చిత్ ।
నరాణాం చ ఫలప్రాప్తౌ భక్తిరేవ హి కారణమ్ ।   204

దేవీ! శిష్యుడు కానివానికి ఈ గురువైభవమును చెప్పకూడదు.అనన్యమైన భక్తిని కలిగిన వారికే ఫలము సిద్ధించును.

గూఢో దృఢశ్చ ప్రీతశ్చ   మౌనేన సుసమాహితః ।
సకృత్కామగతో వాఽపి పఞ్చధా గురురీరితః ।   205

నిగూఢముగ యుండువాడు, దృఢమైనవాడు, సంతృప్తుడు, మౌనియైనవాడు, సకృత్కామగతుడు – వీరు ఐదుగురు గురువులని చెప్పుదురు.

సర్వం గురుముఖాల్లబ్ధం సఫలం పాపనాశనమ్ ।
యద్య దాత్మహితం వస్తు తత్తద్ద్రవ్యం న వంచయేత్ ।   206

గురుదేవుని ద్వారా గ్రహించిన జ్ఞానము పాపమును నశింపచేసి సఫలీకృతమగుచున్నది. కనుక ఏఏ వస్తువులు తమకు ప్రియమో అవి గురుదేవునికి సమర్పించి ప్రసాదముగ స్వీకరించవలెను.

గురుదేవార్పణం వస్తు తేన తుష్టోఽస్మి సువ్రతే ।
శ్రీగురోః పాదుకాం ముద్రాం మూలమంత్రం చ గోపయేత్ ।   207

చక్కని ప్రతివిగ్రహం ఓ పార్వతీ! ఏ వస్తువు గురుదేవునకు సమర్పించబడినదో దానిచేత నేను సంతుష్టుడ నగుచున్నాను. గురుదేవుని పాదుకా స్తోత్రమును, జ్ఞానముద్రను, మూలమంత్రమును సంరక్షించుకొనవలెను.

నతాఽస్మి తే నాథ పదారవిందం బుద్ధీన్ద్రియ ప్రాణమనోవచోభిః ।

యచ్చిన్త్యతే భావిత ఆత్మయుక్తౌ ముముక్షుభిః కర్మ మహోపశాంతయే ॥ 208

ముముక్షువులచేత ఆత్మానుసంధానమునందు భావింపబడి కర్మనాశము కొరకై ఏది స్మరింపబడుచున్నదో అట్టి నీ చరణ కమలమునకు ఓ స్వామీ! బుద్ధి, ప్రాణ, మనో వాక్కులచేత నమస్కరించుచున్నాను.

అనేన యద్భవేత్కార్యం తద్వదామి తవప్రియే ।

లోకోపకారకం దేవి లౌకికం తు వివర్జయేత్ ॥ 209

పార్వతీ! గురుపాద సేవనము వలన కలిగే ప్రయోజనమును నీకు తెలుపుచున్నాను. దేవీ! లోకులకు ఉపకరించునవి యైనను లౌకిక విషయములను విసర్జించవలెను.

లౌకికాద్ధర్మతో యాతి జ్ఞానహీనో భవార్ణవే ।

జ్ఞానభావే చ యత్సర్వం కర్మ నిష్కర్మ శామ్యతి ॥ 210

లౌకిక సంబంధమైన ధర్మకార్యము వలన జ్ఞానహీనుడై సంసార సాగరములో మునుగుచున్నాడు. జ్ఞానము కలుగగనే కర్మయంతయు నైష్కర్మ్యమై నశించుచున్నది.

ఇమాంస్తు భక్తిభావేన పఠేద్వై శృణుయాదపి ।

లిఖిత్వా యత్ప్రదానేన తత్సర్వం ఫలమశ్నుతే ॥ 211

ఈ గురుగీతను ఎవరు శ్రవణము చేయుచున్నారో, లేదా పఠించుచున్నారో అట్టి భక్తులు ఈ గురుగీతను వ్రాసి మరొకరికి దానము చేయువాడు పొందు ఫలమును పొందెదరు.

(*ఈ శ్లోకము నుండి మహాత్మ్యము ప్రారంభమగుచున్నది.*)

గురుగీతా మిమాం దేవి హృది నిత్యం విభావయ ।
మహావ్యాధి గతైర్దుఃఖై స్సర్వదా ప్రజపేన్ముదా । 212

పార్వతీ! ఈ గురుగీతను మనస్సునందు సదా భావన చేయుము. దీనిని జపించుటచేత దీర్ఘవ్యాధులు, దుఃఖములు నశించును. కనుక సంతోషముతో జపించుము.

గురుగీతాక్షరైకైకం మన్త్రరాజ మిదం ప్రియే ।
అన్యేచ వివిధాః మన్త్రాః కలాం నార్హన్తి షోడశీమ్ । 213

ప్రియమైన పార్వతీ ! ఈ గురుగీత యందలి అక్షరములలో ఒకొక్కటి దివ్య మంత్రమై యున్నది. వివిధములైన ఇతర మంత్రములు ఈ ఏకాక్షర మంత్రములో పదునారవ వంతు కూడా ఉండవు.

అనన్తఫల మాప్నోతి గురుగీతా జపేనతు ।
సర్వపాపహరా దేవి సర్వదారిద్ర్య నాశినీ । 214

ఈ గురుగీతను జపించువాడు అనంతమైన ఫలమును పొందుచున్నాడు. దేవీ! ఈ గీత సర్వపాపములను హరించును. సకల దారిద్ర్యములను ధ్వంసమొనర్చును.

అకాలమృత్యుహరా చైవ సర్వ సంకట నాశినీ ।
యక్షరాక్షస భూతాది చోరవ్యాఘ్ర విఘాతినీ । 215

అకాల మృత్యువును హరించును. సమస్త సంకటములను నశింపచేయును. యక్ష, రాక్షస, భూతాదులను, చోర వ్యాఘ్రాదులను ధ్వంస మొనర్చును.

సర్వోపద్రవ కుష్ఠాది దుష్ట దోష నివారిణీ ।
యత్ఫలం గురుసాన్నిధ్యా త్తత్ఫలం పఠనా ద్భవేత్ । 216

సమస్త ఉపద్రవములను, కుష్ఠు మొదలైన రోగముల యొక్క భయంకర దోషములను నివారించును. గురుసన్నిధిలో ఏ ఫలము లభించునో ఈ గురుగీతను పఠించుటచేత అట్టి ఫలము లభించును.

మహావ్యాధిహరా సర్వవిభూతేస్సిద్ధిదా భవేత్
అథవా మోహనే వశ్యే స్వయమేవ జపేత్సదా । 217

గొప్పవ్యాధులు నశించును. సమస్త ఐశ్వర్యములు సిద్ధించును. దీనిని స్వయంగా జపించినచో మోహన వశీకరణాది కార్యములు ఫలప్రద మగుచున్నవి.

కుశ దూర్వాసనే దేవి హ్యాసనే శుభ్రకంబళే ।

ఉపవిశ్య తతో దేవి జపేదేకాగ్ర మానసః । 218

దేవీ! దర్భాసనమందుగాని, గరికె ఆసనము నందుగాని, పరిశుద్ధమైన కంబళాసనము నందుగాని కూర్చుని ఏకాగ్రతతో జపించవలెను.

శుక్లం సర్వత్ర వై ప్రోక్తం వశ్యే రక్తాసనం ప్రియే ।

పద్మాసనే జపేన్నిత్యం శాన్తివశ్యకరం పరమ్ । 219

శ్వేతవస్త్రము శ్రేష్ఠమని సర్వశాస్త్ర నిర్ణయము. జనాకర్షణమునకు ఎఱ్ఱని వస్త్రము చెప్పబడినది. పార్వతీ! పద్మాసనములో ఉపవిశ్యుడై నిత్యము జపించినచో శాంతి, సర్వజన వశీకరణము ప్రాప్తించును.

వస్త్రాసనే చ దారిద్ర్యం పాషాణే రోగసంభవః ।

మేదిన్యాం దుఃఖమాప్నోతి కాష్ఠే భవతి నిష్ఫలమ్ । 220

వస్త్రాసనము నందు దారిద్ర్యము సంభవించు చున్నది. రాతియందు వ్యాధి కలుగుచున్నది. భూమియందు శోకము ప్రాప్తించుచున్నది. కొయ్యపీట ఆసనము నందు ప్రయోజనము శూన్యమగుచున్నది.

కృష్ణాజినే జ్ఞానసిద్ధిః మోక్షశ్రీర్వ్యాఘ్ర చర్మణి ।

కుశాసనే జ్ఞానసిద్ధిః సర్వసిద్ధిస్తు కంబళే । 221

జింక చర్మమునందు జ్ఞానప్రాప్తి, పులిచర్మమునందు మోక్షప్రాప్తి, దర్భాసనము నందు విజ్ఞానశక్తి, కంబళి యందు సర్వసిద్ధులు ప్రాప్తించుచున్నవి.

ఆగ్నేయ్యాం కర్షణం చైవ వాయవ్యాం శత్రునాశనం ।

నైఋత్యాం దర్శనం చైవ ఈశాన్యాం జ్ఞానమేవచ । 222

ఆగ్నేయ దిక్కునకు ఎదురుగా కూర్చుని జపించిన జనాకర్షణము, వాయవ్యమున శత్రుసంహారము, నైఋతిలో దేవతా దర్శనము, ఈశాన్యమున జ్ఞానము లభించుచున్నవి.

ఉదఙ్ముఖః శాంతిజాప్యే వశ్యే పూర్వముఖ స్తథా ।
యామ్యేతు మారణం ప్రోక్తం పశ్చిమే చ ధనాగమః । 223

ఉత్తర దిక్కునకు ఎదురుగ కూర్చుని జపించుటచేత మనశ్శాంతి, తూర్పుముఖముగ దేవతావశ్యము, దక్షిణ ముఖముగ శత్రుమరణము, పడమర ముఖముగ ధనప్రాప్తి కలుగుచున్నది.

మోహనం సర్వభూతానాం బన్ధమోక్షకరం పరం ।
దేవరాజ ప్రియకరం రాజానం వశమానయేత్ । 224

సర్వభూతములను వశపరచును. బంధముల నుండి విడిపించును. ఇంద్రుని తృప్తి పరచును. రాజును వశము చేయును.

ముఖస్తంభకరం చైవ గుణానాం చ వివర్ధనం ।
దుష్కర్మ నాశనం చైవ తథా సత్కర్మ సిద్ధిదమ్ । 225

వాక్కును స్తంభింపజేయును. సుగుణములను వృద్ధి చేయును. చెడుకర్మలను ధ్వంసము చేయును. సత్కర్మలను సిద్ధింపచేయును.

అసిద్ధం సాధయేత్కార్యం నవగ్రహ భయాపహమ్ ।
దుస్స్వప్న నాశనం చైవ సుస్వప్న ఫలదాయకమ్ । 226

సిద్ధించని కార్యములు సిద్ధించును. నవగ్రహ భయమును పోగొట్టును. దుస్స్వప్నములను పోగొట్టును. మంచి కలలను ఫలవంతం చేయును.

మోహశాన్తి కరశ్చైవ బన్ధమోక్షకరం పరమ్ ।
స్వరూప జ్ఞాన నిలయం గీతాశాస్త్ర మిదం శివే । 227

దేవీ! సమస్త మోహములు ఉపశమించును. బంధముల నుండి విడిపించును. ఈ గురుగీత ఉత్కృష్టమైనది. స్వరూప జ్ఞాననిలయమై భాసించుచున్నది.

యం యం చిన్తయతే కామం తంతం ప్రాప్నోతి నిశ్చయమ్ ।
నిత్యం సౌభాగ్యదం పుణ్యం తాపత్రయ కులాపహమ్ । 228

సర్వాభీష్టములు సిద్ధించును. సౌభాగ్యమును సదా ప్రసాదించును. పుణ్యప్రదమై యుండును. తాపత్రయ సమూహమును, ధ్వంస మొనర్చును.

సర్వశాంతికరం నిత్యం వంధ్యా సుపుత్రదమ్ ।

అవైధవ్యకరం స్త్రీణాం సౌభాగ్యస్య వివర్ధనమ్ । 229

సదా సర్వులకు పరమ శాంతిని కలిగించును. గొడ్రాలుకు బిడ్డలను ప్రసాదించును. స్త్రీలకు వైధవ్యమును నివారించును. సర్వసౌభాగ్యములను వృద్ధి చేయును.

ఆయురారోగ్య మైశ్వర్యం పుత్రపౌత్ర వివర్ధనం ।

నిష్కామజాపీ విధవా పఠేన్మోక్ష మవాప్నుయాత్ । 230

ఆయురారోగ్యములను, సంపదను, పుత్రపౌత్రులను అభివృద్ధి చేయును. విధవలు నిష్కాములై జపించినచో మోక్షమును పొందెదరు.

అవైధవ్యం న కామా తు లభతే చాన్య జన్మని ।

సర్వదుఃఖ మయం విఘ్నం నాశయేత్తాపహారకమ్ । 231

సకాములై గురుగీతను పఠించు స్త్రీలు మరుజన్మములో తమ మాంగల్యమును నిశ్చయముగ పొందుచున్నారు. సర్వదుఃఖములు నశించుచున్నవి. తాపములన్నియు హరింపబడుచున్నవి.

సర్వపాప ప్రశమనం ధర్మకామార్థ మోక్షదం ।

*యం యం చిన్తయతే కామం తం తం ప్రాప్నోతి నిశ్చితం ।*232

ఈ గురుగీత సమస్త పాపములను శమింపచేయును. చతుర్విధ పురుషార్థములను ప్రసాదించును. సర్వ మనోరథములు సిద్ధించును.

కామ్యానాం కామధేనుర్వై కల్పతే కల్పపాదపః ।

చిన్తామణిశ్చిన్తితస్య సర్వమంగళ కారకమ్ । 233

ఈ శాస్త్రమును చింతించువారి అభీష్టములను తీర్చుటలో గురుగీత కామధేనువై, కల్పవృక్షమై, చింతామణియై సర్వశుభములకు కారణమగుచున్నది.

లిఖిత్వా పూజయేద్యస్తు మోక్షశ్రియ మవాప్నుయాత్ ।

గురుభక్తి ర్విశేషేణ జాయతే హృది సర్వదా । 234

ఎవరు ఈ గురుగీతను శ్రద్ధతో వ్రాసి అర్చించునో అతడు మోక్ష లక్ష్మిని పొందుచున్నాడు. వాని హృదయము నందు గురుభక్తి విశేషముగ కలుగును.

జపన్తి శాక్తాస్సౌరాశ్చ గాణాపత్యాశ్చ వైష్ణవాః ।

శైవాః పాశుపతా స్సర్వే సత్యం సత్యం న సంశయః । 235

ఈ గురుగీతను శాక్తేయులు, సూర్యోపాసకులు, గణాపత్యులు, వైష్ణవులు, శైవులు, పశుపతి మతానుయాయులు మొదలగు వారందరు జపించుచున్నారు. ఇది సత్యము. సత్యము. సందేహము లేదు.

రెండవ అధ్యాయము సమాప్తము.

మూడవ అధ్యాయము

జ్ఞానప్రదాన ప్రశంసనము

అథ కామ్య జప స్థానం కథయామి వరాననే ।

సాగరాన్తే సరిత్తీరే తీర్థే హరి హరాలయే । 236

దేవీ! ఆ తరువాత కోరికలు సిద్ధించుటకై జప స్థానములను చెప్పుచున్నాను. జపమునకు సముద్రతీరము, నదీతీరము, పుణ్యతీర్థము, శివకేశవుల ఆలయములు అనువైన స్థానములు.

శక్తి దేవాలయే గోష్ఠే సర్వదేవాలయే శుభే ।

వటస్య ధాత్ర్యా మూలే వా మఠే బృందావనే తథా । 237

శక్తిదేవాలయము నందును, గోశాల యందును, పవిత్రములైన సమస్త ఆలయముల యందును, మఱ్ఱిచెట్టు యొక్క మరియు ఉసిరిక వృక్షము యొక్క మూలము నందు, మఠమునందు, తులసీ బృందావనము వద్ద జపమాచరించవచ్చును.

పవిత్రే నిర్మలే దేశే నిత్యానుష్ఠాన తోఽపి వా ।

నిర్వేదనేన మౌనేన జపమే తత్సమారభేత్ । 238

నిర్మలమైన ప్రదేశమునందు నిత్యము అనుష్ఠానమును సాగించుచు సంకల్పములను లెక్కించుట యనే మౌనముతో జపించవలెను.

జాప్యేన జయమాప్నోతి జపసిద్ధిం ఫలం తథా ।

హీనం కర్మ త్యజేత్సర్వం గర్హిత స్థాన మేవ చ । 239

ఈ విధముగా జపించుట వలన జయము లభించును. జపసిద్ధి యొక్క ఫలమును పొందును. నీచమైన సమస్త కర్మములను విడువవలెను. అలాగే గర్హించబడిన ప్రదేశములను గూడ త్యజించవలెను.

శ్మశానే బిల్వమూలే వా వటమూలాంతికే తథా ।

సిద్ధ్యన్తి కానకే మూలే చూతవృక్షస్య సన్నిధౌ । 240

శ్మశానము నందు గాని , బిల్వవృక్షవనము నందు గాని, వటవృక్షము క్రింద గాని, కానుగవృక్షము క్రిందగాని, మామిడిచెట్టు వద్దగాని సిద్ధి లభించుచున్నది.

పీతాసనం మోహనే తు హ్యసితం చాభిచారికే ।

జ్ఞేయం శుక్లం చ శాంత్యర్థం వశ్యే రక్తం ప్రకీర్తితమ్ । 241

అన్యులను ముగ్ధులను గావించుటకు పీతవర్ణము గల ఆసనము, ఇతరులను హింసించుటకు నల్లని రంగుగల ఆసనము, చిత్తశాంతికి శ్వేతవర్ణము గల ఆసనము, జనులను వశపరచుకొనుటకు ఎఱ్ఱని ఆసనమును నిశ్చయముగ చెప్పబడినవి.

జపం హీనాసనం కుర్వన్ హీన కర్మాఫలం ప్రదం ।

గురుగీతాం ప్రయాణే వా సంగ్రామే రిపు సంకటే । 242

జపన్ జయ మవాప్నోతి మరణే ముక్తి దాయికా ।

సర్వకర్మాణి సిద్ధ్యన్తి గురుపుత్రే న సంశయః । 243

ఆసనములేని జపముచేయుచు అఫలప్రదుడగుచున్నాడు. నీచమగు ఆసనముపై కూర్చుని నీచ ఫలమును పొందుచున్నాడు. ప్రయాణమునందు, యుద్ధమునందు జపించువాడు విజయమును పొందుచున్నాడు. ఈ గురుగీత మరణ సమయమునందు ముక్తి నొసగుచున్నది. గురుపుత్రునికి సమస్త కార్యములు సిద్ధించుచున్నవి. ఈ విషయములో సందేహము లేదు.

గురుమన్త్రో ముఖే యస్య తస్య సిద్ధ్యన్తి నాన్యథా ।

దీక్షయా సర్వకార్యాణి సిద్ధ్యన్తి గురుపుత్రకే । 244

ఎవని ముఖమునందు గురుమంత్రము ఉండునో అట్టి గురుభక్తునకు సర్వకార్యములు సఫలమగుచున్నవి. మరొక విధముగా సఫలము కావు. మంత్రదీక్ష వలన గురుపుత్రునికి సమస్త కార్యములు సిద్ధించుచున్నవి.

భవమూల వినాశాయ చాష్టపాశ నివృత్తయే ।

గురుగీతామ్భసి స్నానం తత్త్వజ్ఞః కురుతే సదా । 245

సంసారము సమూలముగ నశించుట కొరకు, అష్టపాశముల ఖండనము కొరకు గురుగీత యనెడి జలమునందు తత్త్వవేత్త సదా స్నానము చేయుచున్నాడు.

స ఏవ సద్గురు స్సాక్షాత్ సదసద్బ్రహ్మ విత్తమః ।

తస్య స్థానాని సర్వాణి పవిత్రాణి న సంశయః । 246

సదసద్రూపమగు జగద్రూపమైన పరమాత్మను ఎవడు చక్కగా తెలిసియున్నాడో అతడే సద్గురువు. అతడు నివసించు ప్రదేశములన్నియు పవిత్రములే యనుటలో సందేహము లేదు.

సర్వశుద్ధః పవిత్రోఽసౌ స్వభావాద్యత్ర తిష్ఠతి ।

తత్ర దేవగణా స్సర్వే క్షేత్రపీఠే చరన్తి చ । 247

సర్వశుద్ధుడు, పవిత్రాత్ముడు నగు గురుదేవుడు ఏ క్షేత్రమునందు సహజముగ నివసించుచుండునో ఆక్షేత్ర పీఠమునందు సర్వదేవతలు సంచరించుచున్నారు.

ఆసనస్థాశ్శయనా వా గచ్ఛన్త స్తిష్ఠతోఽపి వా ।

అశ్వారూఢా గజారూఢా సుషుప్తా జాగ్రతోఽపి వా । 248

శుచిర్భూతా జ్ఞానవన్తో గురుగీతాం జపన్తి యే ।

తేషాం దర్శన సంస్పర్శా ద్దివ్యజ్ఞానం ప్రజాయతే । 249

ఆసీనులైయున్నను, పరుండి యున్నను, నడచుచున్నను, నిలుచున్నవారైనను, గుఱ్ఱముల నెక్కియున్న వారైనను, గజారూఢులైనను, నిద్రించుచున్నవారైనను,

మేల్కొనియున్న వారైనను, శుచిర్భూతులై జ్ఞానవంతులై ఎవరు గురు గీతను జపించుచున్నారో అట్టివారిని దర్శించుటవలన, స్పృశించుటవలన, దివ్యమైన జ్ఞానము కలుగును.

సముద్రే వై యథాతోయం క్షీరేక్షీరం జలే జలమ్ ।

భిన్నే కుమ్భే యథాఽఽకాశం తథాఽఽత్మా పరమాత్మని । 250

నదీజలము సముద్రములో కలిసిపోవునట్లు, పాలు పాలయందును, నీరు నీటియందును కలిసిపోవునట్లు పగిలిన కుండలోని ఆకాశము మహాకాశములో ఏకమైనట్లు ఆత్మ పరమాత్మలో ఐక్యమగుచున్నది.

తథైవ జ్ఞానవాన్జీవః పరమాత్మని సర్వదా ।

ఐక్యేన రమతే జ్ఞానీ యత్ర కుత్ర దివానిశమ్ । 251

ఆ విధముగనే జ్ఞానవంతుడైన జీవుడు సదా పరమాత్మ యందు ఐక్యమై రమించుచున్నాడు. ఆత్మజ్ఞాని యైనవాడు దివారాత్రములు పరమాత్మయందే రమించుచున్నాడు.

ఏవం విధో మహాయుక్తః సర్వత్ర వర్తతే సదా ।

తస్మాత్సర్వ ప్రకారేణ గురుభక్తిం సమాచరేత్ । 252

ఈ విధముగ మహాత్ముడైన జ్ఞాని సదా బ్రహ్మముగా మెలగుచున్నాడు. అందు వలన అన్ని విధములు గురుభక్తిని చక్కగా ఆచరించవలెను.

గురు సంతోషణాదేవ ముక్తోభవతి పార్వతి ।

అణిమాదిషు భోక్తృత్వం కృపయాదేవి జాయతే । 253

పార్వతీ ! గురువు సంతృప్తి చెందుటచేతనే శిష్యుడు తరించుచున్నాడు. అణిమాది అష్టసిద్ధులు గురుకృపచేతనే సిద్ధించుచున్నవి.

సామ్యేన రమతే జ్ఞానీ దివా వా యదివా నిశి ।

ఏవం విధో మహా మౌనీ త్రైలోక్య సమతాం వ్రజేత్ । 254

ఈ విధముగా ఆత్మజ్ఞానమును పొందిన బ్రహ్మజ్ఞాని దివారాత్రములు పరమాత్మలో క్రీడించుచున్నాడు. అట్టి జ్ఞాని మననశీలుడై త్రిలోకము లందును పరబ్రహ్మరూపుడై యున్నాడు.

అథ సంసారిణః సర్వే గురుగీతా జపేన తు ।
సర్వాన్ కామాంస్తు భుంజన్తి త్రిసత్యం మమభాషితం । 255

మరియు సంసారులందరు గురుగీతా జపముచేతనే సర్వకోరికలను అనుభవించుచున్నారు. నా యొక్క వచనము ముమ్మాటికి సత్యము.

సత్యం సత్యం పునః సత్యం ధర్మసారం మయోదితం ।
గురుగీతా సమం స్తోత్రం నాస్తితత్త్వం గురోః పరమ్ । 256

నాచేత చెప్పబడిన ధర్మసారమగు ఈ గురుగీత సత్యము. మఱల సత్యము. ముమ్మాటికి సత్యము. గురుగీతతో సమానమగు స్తోత్రము లేదు. గురువుకు మించిన తత్త్వము లేదు.

గురుర్దేవో గురుర్ధర్మో గురౌ నిష్ఠా పరం తపః ।
గురోః పరతరం నాస్తి త్రివారం కథయామితే । 257

గురువే దేవుడు. గురువే పరమధర్మము. గురువే నిలకడ. గురువే ఉత్తమమైన తపస్సు. గురువుకన్నను శ్రేష్ఠమైనది మరియొకటిలేదు. ఈ విషయం నీకు ముమ్మారు చెప్పుచున్నాను.

ధన్యామాతా పితా ధన్యో గోత్రం ధన్యం కులోద్భవః ।
ధన్యాచ వసుధా దేవి యత్ర స్యాద్గురు భక్తతా । 258

ఎవని యందు గురుభక్తి యుండునో అతని తల్లి ధన్యురాలు. తండ్రి ధన్యుడు. గోత్రము ధన్యము. అట్టివాని కులములో పుట్టుట ధన్యము. పార్వతీ! అతని జన్మభూమి కూడా ధన్యమైనది.

ఆకల్ప జన్మకోటీనాం యజ్ఞవ్రత తపః క్రియాః ।
తాః సర్వాః సఫలాదేవి గురుసంతోష మాత్రతః । 259

ప్రళయము వరకు అనేక కోట్ల జన్మలలో ఆచరించిన యజ్ఞములు, వ్రతములు, తపస్సులు, దానాది క్రియ లన్నియు సఫలము లగుచున్నవి.

శరీర మిన్ద్రియం ప్రాణ మర్థం స్వజన బన్ధుతా ।
మాతృకులం పితృకులం గురురేవ న సంశయః । 260

దేహము , ఇంద్రియములు, ప్రాణము, ధనము, స్వజనులగు చుట్టములు, తల్లి వంశము, తండ్రి వంశము అన్నియును గురుదేవుడే. ఈ విషయములో సందేహము లేదు.

మందభాగ్యా హ్యశక్తాశ్చ యే జనా నానుమన్వతే ।

గురుసేవాసు విముఖాః పచ్యన్తే నరకేఽశుచౌ । 261

గురుసేవ యందు ఆసక్తిలేని జనులు మందభాగ్యులై, శక్తిహీనులై గురు స్వరూపమును స్మరించలేక నరకములో వండబడుచున్నారు.

విద్యా ధనం బలం చైవ తేషాం భాగ్యం నిరర్థకమ్ ।

యేషాం గురుకృపా నాస్తి అధోగచ్ఛన్తి పార్వతి । 262

బ్రహ్మ విష్ణుశ్చ రుద్రశ్చ దేవాశ్చ పితృ కిన్నరాః ।

సిద్ధ చారణ యక్షాశ్చ అన్యే చ మునయో జనాః । 263

పార్వతీ! ఎవరికి గురుకృపలేదో అట్టివారి చదువు, ధనము, శక్తి, భాగ్యము నిరర్థకములే యగుచున్నవి. వారు అధోలోకములను పొందుచున్నారు. గురుకృప తప్పినవారికి బ్రహ్మ, విష్ణు, రుద్ర మహేశ్వరులును, దేవతలు, పితృదేవతలు, కిన్నరులు, సిద్ధులు, చారణులు, యక్షులు మరియు మహర్షులు కూడా దూరమగుచున్నారు.

గురుభావః పరం తీర్థమన్యతీర్థం నిరర్థకమ్ ।

సర్వతీర్థమయం దేవి శ్రీ గురోశ్చరణామ్బుజమ్ । 264

గురుస్వరూపము శ్రేష్ఠమైన తీర్థము. ఇతర తీర్థములు నిరర్థకమైనవి. దేవీ! గురుదేవునియొక్క పాదారవిందము సర్వతీర్థ స్వరూపము.

కన్యాభోగరతా మన్దాః స్వకాన్తాయాః పరాఙ్ముఖాః ।

అతః పరం మయా దేవి కథితం న మమ ప్రియే । 265

స్త్రీలంపటులకు, భార్య విషయంలో వైముఖ్యం చూపువారికి నేను బోధించిన ఈ గురుగీతను చెప్పరాదు.

ఇదం రహస్యమస్పష్టం వ్యక్తవ్యం చ వరాననే ।

సుగోప్యం చ తవాగ్రేతు మమాత్మ ప్రీతయే సతి । 266

దేవీ! నా సంతృప్తి కొరకు నీకు ఒక విషయము చెప్పవలసియున్నది. అది మిగుల రహస్యమైనది. గుహ్యమైనది. అవ్యక్తమైనది.

స్వామి ముఖ్య గణేశాద్యాన్ విష్ణ్వాదీంశ్చ పార్వతి ।
న వక్తవ్యం మహామాయే పాదస్పర్శం కురుష్వమే । 267

ఈ గురుతత్త్వము నాకు ముఖ్యులైన గణేశాదులకు, విష్ణుదేవునకు కూడా చెప్పనని నా పాదములంటి చెప్పుము.

అభక్తే వంచకే ధూర్తే పాషండే నాస్తికాదిషు ।
మనసాఽపి నవక్తవ్యా గురుగీతా కదాచన । 268

భక్తిలేని వారికి, వంచకులకు, దుర్మార్గులకు, పాషండులకు, నాస్తికులకు ఇష్టమునగాని, పొరపాటునగాని చెప్పకూడదు.

గురవో బహవస్సన్తి శిష్యవిత్తాపహారకాః ।
తమేకం దుర్లభం మన్యే శిష్యహృత్తాపహారకమ్ । 269

శిష్యుని ధనము నపహరించునట్టి గురువులు అనేకులు గలరు. శిష్యుల హృదయతాపములను అపహరించు గురువు దుర్లభమని భావించుచున్నాను.

చాతుర్యవాన్ వివేకీ చ అధ్యాత్మజ్ఞానవాన్ శుచిః ।
మానసం నిర్మలం యస్య గురుత్వం తస్యశోభతే । 270

చాతుర్యము గలవాడు, వివేకవంతుడు, పరమాత్మజ్ఞానము కలవాడు, పరిశుద్ధుడు, ఎవని మనస్సు నిర్మలమై యున్నదో అట్టి మహాత్ముడే నిజగురువు.

గురవో నిర్మలా శ్శాంతాః సాధవో మితభాషిణః ।
కామక్రోధ వినిర్ముక్తాః సదాచారా జితేంద్రియాః । 271

గురువులు నిర్మలమైనవారు. శాంత రూపులు. సాధు స్వరూపము గలవారు. మితభాషులు. కామక్రోధములనుండి విడిపడిన వారు. సదాచారులు. జితేంద్రియులు.

సూచకాది ప్రభేదేన గురవో బహుధా స్మృతాః ।
స్వయం సమ్యక్ పరీక్ష్యాథ తత్త్వ నిష్ఠం భజేత్సుధీః । 272

సూచక వాచకాది భేదము చేత గురువులు అనేక విధములుగ తెలియుచున్నారు. తనకు తానుగా బాగుగా పరీక్షించి బుద్ధిమంతుడు, జ్ఞాననిష్ఠ గలవానిని పొందాలి.

వర్ణజాల మిదం తత్వద్బాహ్య శాస్త్రన్తు లౌకికమ్ /
యస్మిన్దేవి సమభ్యస్తం న గురుస్సూచక స్మృతః / 273

దేవీ! అక్షర జ్ఞానమును, లౌకిక సంబంధమైన శాస్త్రములను బోధించువాడు సూచక గురువు అని చెప్పబడుచున్నాడు.

వర్ణాశ్రమోచితాం విద్యాం ధర్మాధర్మ విధాయినీం /
ప్రవక్తారం గురుం విద్ధి వాచకస్త్వితి పార్వతి / 274

పార్వతీ! ధర్మాధర్మములను తెలుపునట్టి, వర్ణాశ్రమాది విషయములకు సంబంధించిన విద్యను తెలుపుగురువు వాచక గురువు అని చెప్పబడుచున్నాడు.

పంచాక్షర్యాది మన్త్రాణా ముపదేష్టా తు పార్వతి /
న గురుర్బోధకో భూయా దుభయో ర యముత్తమః / 275

దేవీ! పంచాక్షరి మొదలైన మంత్రములను బోధించు గురువు బోధక గురువు అని చెప్పబడుచున్నాను. సూచక వాచక గురువుల కన్నా బోధక గురువు శ్రేష్ఠుడు.

మోహ మారణ వశ్యాది తుచ్ఛమన్త్రో పదేశినం /
నిషిద్ద గురు రిత్యాహుః పండితాస్తత్త్వ దర్శినః / 276

మోహ మారణ వశ్యాది తుచ్ఛ మంత్రములను ఉపదేశించు గురువు నిషిద్ధ గురువని చెప్పబడుచున్నాడు- అని తత్త్వవిదులు చెప్పుచున్నారు.

అనిత్యమితి నిర్దిశ్య సంసారం సంకటాలయం /
వైరాగ్య పద దర్శియః న గురు ర్విహితః ప్రియే / 277

పార్వతీ ! బాధలకు నిలయమైన సంసారము అనిత్యమని నిర్దేశించి ఎవడు విరక్తి మార్గమును చూపుచున్నాడో అట్టివాడు విహిత గురువని చెప్పబడుచున్నాడు.

తత్త్వమస్యాది వాక్యానా ముపదేష్టా తు పార్వతి /
కారణా ఖ్యో గురుః ప్రోక్తో భవరోగ నివారకః / 278

పార్వతీ! తత్త్వ మస్యాది మహావాక్యములను ఉపదేశించుట ద్వారా భవరోగమును నివారించునట్టి గురువు కారణగురువు అని చెప్పబడుచున్నాడు.

సర్వ సందేహ సందోహ నిర్మూలన విచక్షణః ।
జన్మ మృత్యు భయ ఘ్నోయః స గురుః పరమోమతః । 279

సమస్త సంశయ సమూహమును నిర్మూలించుటలో నిపుణుడును, జనన మరణ భయమును పోగొట్టు మహాత్ముడు పరమ గురువు.

బహు జన్మ కృతా త్పుణ్యాల్లభ్యతేఽ సౌ మహాగురుః ।
లబ్ధ్వాఽముం న పునర్యాతి శిష్య స్సంసార బన్ధనమ్ । 280

అనేక జన్మలలో ఆచరించిన పుణ్యము వలన అట్టి పరమ గురువు లభించుచున్నాడు. ఆ పరమ గురువును పొందిన శిష్యుడు మరల సంసార బంధమున పడడు.

ఏవం బహువిధా లోకే గురవస్సన్తి పార్వతి ।
తేషు సర్వ ప్రయత్నేన సేవ్యోహి పరమో గురుః । 281

ఈ విధముగా అనేక విధములైన గురువులు లోకమున గలరు. వీరిలో పరమ గురువును ప్రయత్నించి పొందవలెను.

నిషిద్ధ గురు శిష్యస్తు దుష్ట సంకల్ప దూషితః ।
బ్రహ్మ ప్రళయ పర్యన్తం న పునార్యాతి మర్త్యతామ్ । 282

నిషిద్ధ గురువు యొక్క శిష్యుడు చెడు సంకల్పములంచే కూడియున్నందున బ్రహ్మప్రళయము వరకు తిరిగి మానవజన్మను పొందడు.

ఏవం శ్రుత్వా మహాదేవీ మహాదేవ వచస్తదా ।
అత్యన్త విహ్వల మనా శ్శంకరం పరిపృచ్ఛతి । 283

పార్వతీ దేవి ఈ విధముగా మహేశ్వరుని వచనమును ఆలకించి,వ్యధ చెందిన మనస్సుతో పరమేశ్వరుని ప్రశ్నించుచున్నది.

నమస్తే దేవదేవాత్ర శ్రోతవ్యం కిఞ్చిదస్తిమే ।
శ్రుత్వాత్వద్వాక్య మధునా భృశం స్యాద్విహ్వలం మనః । 284

ఓ దేవాది దేవా! మీకు నమస్కారము. మీరు బోధించిన విషయాలలో నేను అడుగవలసినది కొంత యున్నది. మీ వచనము ఆలకించిన పిదప నా మనస్సు వ్యధకు లోనై యున్నది.

స్వయం మూఢా మృత్యు భీతా స్సుకృతా ద్విరతిం గతాః ।
దైవాన్నిషిద్ధ గురుగా యది తేషాన్తు కా గతిః । 285

స్వయంగా మూఢులై, మరణ భీతి గల పుణ్య హీనులు దైవవశాత్తు నిషిద్ధ గురువును పొందినవారు అయినచో వారి యొక్క గతి ఏమి ?

శృణు తత్త్వ మిదం దేవి యదా స్యాద్విరతో నరః ।
తదాఽసావధి కారీతి ప్రోచ్యతే శ్రుతి మస్తకైః । 286

ఓ దేవి! ఈ విషయము నాలకింపుము. నిషిద్ధ గురువును సేవించువాడు ఎప్పుడు అట్టి గురువును త్యజించుచున్నాడో అప్పుడు అతడు అధికారి యగుచున్నాడు.

అఖండైకరసం బ్రహ్మ నిత్యముక్తం నిరామయమ్ ।
స్వస్మిన్సన్దర్శితం యేన స భవేదస్య దేశికం । 287

నిత్యమును, నిరామయమును అఖండైక రస స్వరూపమునైన పరబ్రహ్మము తనలోనే యున్నట్లు శిష్యునకు చూపు గురువు దేశిక గురువు.

జాలానాం సాగరో రాజా యథా భవతి పార్వతి ।
గురూణాం తత్ర సర్వేషాం రాజాఽయం పరమో గురుః । 281

దేవీ ! జలము లన్నిటికీ సాగరుడు ఎలా రాజో అలాగే ఈ గురువు అందరి పరమగురువు రాజుగా చెప్పబడుచున్నాడు.

శ్లో । మోహాది రహిత శ్శాన్తో నిత్య తృప్తో నిరాశ్రయః ।
తృణీకృత బ్రహ్మ విష్ణువైభవః పరమో గురుః । 289

శోకమోహములు లేనివాడు, శాంతుడు, నిత్యతృప్తుడు, నిరాశ్రయుడు, బ్రహ్మవిష్ణు మహేశ్వరుల యొక్క ఐశ్వర్యమును నిరాకరించువాడు పరమగురువు అని చెప్పబడుచున్నాడు.

సర్వ కాల విదేశేషు స్వతంత్రో నిశ్చల స్సుఖీ ।
అఖండైక రసాస్వాదతృప్తో హి పరమో గురుః । 290

సమస్త దేశకాలాదుల యందు స్వతంత్రుడును, ఐశ్వర్యుడును, సుఖవంతుడును, అఖండైక అమృత పానముచేత తృప్తిచెందిన వాడును పరమ గురువని చెప్పబడుచున్నాడు.

ద్వైతా ద్వైత వినిర్ముక్తః స్వానుభూతి ప్రకాశవాన్ ।
అజ్ఞానాంధ తమ శ్ఛేత్తా సర్వజ్ఞః పరమో గురుః । 291

ద్వైతాద్వైతముం చేత విడిపడినవాడు, స్వానుభవముచే ప్రకాశించువాడు, అజ్ఞాన మనెడి అంధత్వమును కల్పించు చీకటిని పారద్రోలువాడు పరమ గురువని చెప్పబడుచున్నాడు.

యస్య దర్శన మాత్రేణ మనసః స్యాత్ప్రసన్నతా ।
స్వయం భూయాత్ ధృతిశ్శాంతిః స భవేత్ పరమో గురుః । 292

ఏ మహాత్ముని దర్శింపగనే చిత్తము ప్రశాంతతను పొందునో, ధైర్యము, శాంతి స్వయముగ లభించునో అట్టి మహాత్ముడు పరమగురువు.

సిద్ధి జాలం సమాలోక్య యోగినాం మన్త్రవాదినాం ।
తుచ్ఛాకార మనోవృత్తిః యస్యా సౌ పరమో గురుః । 293

మంత్రములే శ్రేష్ఠములని వాదించు యోగులయొక్క సిద్ధులను జూచి ఎవనికి వానియందు నీచ భావము స్ఫురించుచున్నదో అతడే పరమగురువు.

స్వశరీరం శవం పశ్యన్ తథా స్వాత్మాన మద్వయం ।
యస్స్త్రీకనక మోహఘ్నః సభవే త్పరమో గురుః । 294

ఎవడు కామినీ కాంచనముల యందలి మోహమును నశింపచేసి , తనదేహమును శవముగా దర్శించుచు, అద్వయమైన ఆత్మను సదా దర్శించునో అతడే పరమగురువు.

మౌనీ వాగ్మీతి తత్త్వజ్ఞో ద్విధాఽ భూచ్ఛృణు పార్వతి ।
నకశ్చిన్మౌనినాం లోభో లోకేఽస్మిన్భవతి ప్రియే । 295

పార్వతీ! మననశీలుడు, తత్త్వజ్ఞుడు అని రెండు విధములు. వినుము. ఈ లోకమున మునులకు ఒకానొక ఆసక్తి కూడా లేదు.

వాగ్మీ తూత్కట సంసార సాగరోత్తరణ క్షమః ।
యతోఽపి సంశయ చ్ఛేత్తా శాస్త్ర యుక్త్యను భూతిభిః । 296
భయంకరమైన సంసార సాగరమును దాటించుట యందు ఓర్పుగలవాడై, శాస్త్రము, యుక్తి, అనుభవముల చేత సమస్త సంశయములను ఛేదించు బోధకుడు వాగ్మీ యని పిలువబడుచున్నాడు.

గురు నామ జపాద్దేవి బహు జన్మార్జి తాన్యపి ।
పాపాని విలయం యాన్తి నాస్తి సందేహ మణ్వపి । 297
దేవీ ! గురుదేవుని నామమును జపించుట వలన అనేక జన్మలలో ఆర్జించిన పాపములు నశించుచున్నవి.

శ్రీ గురోస్సదృశం దైవం శ్రీ గురోస్సదృశః పితా ।
గురు ధ్యాన సమం కర్మ నాస్తి నాస్తి మహీతలే । 298
ఈ భూలోకమున గురువుకు మించిన దైవము లేదు. గురువుకు మించిన తండ్రియు లేదు. గురుధ్యానమునకు సమానమైన కార్యము లేదు.

కులం ధనం బలం శాస్త్రం బాన్ధవాస్సోదరా ఇమే ।
మరణే నోపయుజ్యన్తే గురురేకోహి తారకః । 299
కులము, ధనము, బలము, శాస్త్రము, బంధువులు, సోదరులు ఇవి అన్నియు మృత్యుకాలమున నిరుపయోగములు. గురువొక్కడే తరింపచేయువాడు.

కులమేవ పవిత్రం స్యాత్ సత్యం స్వగురు సేవయా ।
తృప్తాస్స్యు స్సకలా దేవా బ్రహ్మాద్యా గురుతర్పణాత్ । 300
నిజగురువుకు సేవచేయుట వలన కులము పవిత్ర మగుచున్నది. గురువు తృప్తి చెందిన బ్రహ్మాది దేవత లందరు తృప్తి చెందుచున్నారు. ఇది సత్యము.

గురు రేకోహి జానాతి స్వరూపం దైవ మవ్యయమ్ ।
తజ్జ్ఞానం యత్ప్రసాదేన నాన్యథా శాస్త్ర కోటిభిః । 301
అవ్యయమైన దైవస్వరూపమును గురువొక్కడే తెలియుచున్నాడు. గురుదేవుని కృపచే అట్టి అవ్యయ జ్ఞానము కలుగుచున్నది. అన్య శాస్త్రముల వలన జ్ఞానము సిద్ధించదు.

స్వరూప జ్ఞాన శూన్యేన కృతమప్య కృతం భవేత్ ।
తపోజపాదికం దేవి సకలం బాలజల్పవత్ । 302

ఓ దేవీ ! ఆత్మస్వరూప జ్ఞానము లేనివాడు ఆచరించే తపస్సు, జప ధ్యానాదులు పిల్లల పలుకులవలె నిరుపయోగము అగును.

శివం కేచిద్ధరిం కేచిత్ విధిం కేచిత్తు కేచన ।
శక్తిం దైవ మితి జ్ఞాత్వా వివదన్తి వృథా నరాః । 303

కొందరు శివుడు దేవుడని, కొందరు విష్ణువు దేవుడని, కొందరు బ్రహ్మయే దేవుడని, కొందరు శక్తియే దైవమని గ్రహించి వృథాగా వాదించుకొను చున్నారు.

నజానన్తి పరం తత్త్వం గురుదీక్షాపరాఙ్ముఖాః ।
భ్రాన్తాః పశు సమా హ్యేతే స్వపరిజ్ఞాన వర్జితాః । 304

గురుదీక్షకు దూరులై పరతత్త్వమును తెలియని అవివేకులు ఆత్మజ్ఞానము లేనివారై, భ్రాంతి రూపులై పశు సమానులగు చున్నారు.

తస్మాత్కైవల్య సిద్ధ్యర్థం గురుమేవ భజేత్ప్రియే ।
గురుం వినా నజానన్తి మూఢాస్తత్పరమం పదమ్ । 305

ప్రియమైన పార్వతీ ! కనుక మోక్షమును పొందుటకై గురువునే సేవించవలెను. గురువును పొందలేని మూఢులు పరమ పదమును పొందలేరు.

భిద్యతే హృదయగ్రన్థిః ఛిద్యన్తే సర్వ సంశయాః ।
క్షీయన్తే సర్వ కర్మాణి గురోః కరుణయా శివే । 306

దేవీ ! గురుదేవుని దయచే అజ్ఞానముడి విడిపోవు చున్నది. సమస్తమైన సంశయములు నివృత్తి యగుచున్నవి. సర్వకర్మలు నశించుచున్నవి.

శ్లో॥ కృతయా గురు భక్తేస్తు వేద శాస్త్రాను సారతః ।
ముచ్యతే పాతకాద్ఘోరాత్ గురు భక్తో విశేషతః । 307

గురుభక్తి గలవాడు వేదశాస్త్ర ముల యందు తెలుప బడిన గురుభక్తిని అనుసరించుటచేత మహాభయంకరమగు పాతకము నుండి విడిపడుచున్నాడు.

దుస్సంగం చ పరిత్యజ్య పాపకర్మ పరిత్యజేత్ ।
చిత్త చిహ్న మిదం యస్య తస్య దీక్షా విధీయతే । 308

దుస్సంగమును త్యజించి, పాపకర్మను విడువవలెను. ఈ విధమైన గుర్తులు ఎవని మనస్సుయందు తెలియునో అట్టివానికి మన్త్రదీక్ష చెప్పబడుచున్నది.

చిత్తత్యాగ నియుక్త శ్చ క్రోధగర్వ వివర్జితః ।
ద్వైత భావ పరిత్యాగీ తస్య దీక్షా విధీయతే । 309

మనోనాశమునకు ప్రయత్నించువాడు, క్రోధము, గర్వమునుండి విడివడినవాడు, ద్వైతభావమును పరిత్యజించిన వానికి గురుదీక్ష చెప్పబడుచున్నది.

ఏతల్లక్షణ యుక్తత్వం సర్వ భూత హితే రతం ।
నిర్మలం జీవితం యస్య తస్య దీక్షా విధీయతే । 310

ఇంతవరకు చెప్పిన లక్షణములు కలిగి, సర్వభూత హితము నందు రతుడై, నిర్మలమైన జీవితము గడుపువారికి మన్త్ర దీక్ష చెప్పబడినది.

క్రియయా చాన్వితం పూర్వం దీక్షాజాలం నిరూపితం
మన్త్రదీక్షా భిధం సాంగోపాంగం సర్వం శివోదితమ్ । 311

అనుష్ఠానముతో కూడినది, సాంగోపాంగమైనది, మంత్ర దీక్షయనే పేరు గలది యగు మంత్ర దీక్ష సముదాయము శివుడైన నా చేత చెప్పబడినది.

క్రియ యా స్యాద్విరహితం గురుసాయుజ్య దాయినీం ।
గురుదీక్షాం వినాకోవా గురుత్వాచార పాలకః । 312

నైష్కర్మ్య మైనదియు, గురుసాయుజ్యమును ప్రసాదించునదియు నగు గురుదీక్షను పొందక గురుత్వ మనెడి ఆచారమును ఎవడు అనుసరించగలడు?

శక్తో న చాపి శక్తో వా దైశికాంఘ్రిం సమాశ్రయేత్ ।
తస్య జన్మాస్తి సఫలం భోగమోక్ష ఫలప్రదమ్ । 313

భుక్తి ముక్తులను ప్రసాదించు గురు చరణ కమలమును శక్తుడైనను, అశక్తుడైనను ఆశ్రయించవలెను. అట్టివాని జీవితము సఫలమగుచున్నది.

అత్యన్త చిత్త పక్వస్య శ్రద్ధా భక్తి యుత స్యచ।
ప్రవక్తవ్య మిదం దేవి ! మమాత్మ ప్రీతి యే సదా। 314
దేవీ! చిత్త పరిపక్వము గలిగి, శ్రద్ధా భక్తులతో గూడియున్నవారికి నేను బోధించిన ఈ శాస్త్రము చెప్పదగి యున్నది.

రహస్యం సర్వ శాస్త్రేషు గీతా శాస్త్ర. మిదం శివే।
సమ్యక్ పరీక్ష్య వక్తవ్యం సాధకస్య మహాత్మనః। 315
మంగళ స్వరూపిణీ! సర్వశాస్త్రములలో గుహ్యమైన ఈ గురుగీతను సాధకుడైన పవిత్రునకు బాగుగా పరిశీలించి చెప్పవలెను.

సత్కర్మ పరి పాకాచ్చ చిత్త శుద్ధిశ్చ ధీమతా।
సాధకస్యైవ వక్తవ్యా గురుగీతా ప్రయత్నతః। 316
సత్కర్మం నాచరించుట వలన చిత్తశుద్ధి కలిగిన సాధకునకు ప్రయత్నముచే ఈ గురుగీతను ధీమంతుడైన గురువు బోధించాలి.

నాస్తికాయ కృతఘ్నాయ దామ్భికాయ శఠాయచ।
అభక్తాయ విభక్తాయ నవాచ్యేయం కదాచన। 317
ఈ గురుగీతను నాస్తికునకు, కృతఘ్నునకు, డాంబికునకు, శఠునకు, భక్తిలేనివానికి, భేదభావము గలవానికి చెప్పకూడదు.

స్త్రీలోలుపాయ మూర్ఖాయ కామోపహత చేతసః।
నిన్దకాయ నవక్తవ్యా గురుగీతా స్వభావతః। 318
స్త్రీలోలునకు, మూర్ఖునకు, కామవాంఛలచే చెదరగొట్టబడిన చిత్తముగల వానికి, పెద్దలను నిందించువానికి ఈ గురుగీతను చెప్పకూడదు.

సర్వపాప ప్రశమనం సర్వోపద్రవ వారకం।
జన్మ మృత్యు హరం దేవి గీతా శాస్త్ర మిదం శివే। 319
దేవీ ! ఈ గీతా శాస్త్రము సర్వపాపములను నశింప చేయును. సర్వ ఉపద్రవములను వారించును. జనన మరణములను నశింప చేయును.

శ్రుతి సార మిదం దేవి సర్వముక్తం సమాసతః ।

నాన్యథా సద్గతిః పుంసాం వినా గురు పదం శివే । 320

పార్వతీ! వేదసారమైన ఈ గురుగీత సంపూర్ణముగా చెప్పబడినది. గురు పదము కన్నను అన్యముగ జీవులకు మోక్షము లేదు.

బహు జన్మ కృతాత్పా పాదయ మజ్ఞాన రోచతే ।

జన్మ బన్ధ నివృత్త్యర్థం గురుమేవ భజేత్సదా । 321

అనేక జన్మలలో ఆచరించిన పాపమువలన ఈ తత్త్వము కొందరికి రుచించదు. జన్మ బంధమును పోగొట్టు కొనుటకు సద్గురు దేవుని సదా సేవించవలెను.

అహమేవ జగత్సర్వ మహమేవ పరం పదం ।

ఏతజ్ఞానం యతో భూయాత్తం గురుం ప్రణమామ్యహమ్ । 322

ఈ జగత్తంతయు నేను. పరమ పదమును నేనే. ఎవని వలన ఈ అఖండ జ్ఞానము సిద్ధించుచున్నదో అట్టి జ్ఞానమయుడైన గురువునకు నమస్కరించుచున్నాను.

అలం వికల్పైరహమేవ కేవలం మయిస్థితం విశ్వమిదం చరాచరమ్ ।

ఇదం రహస్యం మమ యేన దర్శితం సవన్దనీయో గురురేవ కేవలమ్ । 323

వికల్పములు ఇక చాలు. నాయందు కేవలమై ఈ చరాచరమైన ప్రపంచము ఉంటున్నది. ఈ రహస్యమగు జ్ఞానమును నాచే దర్శింపజేసిన గురువే వందనీయుడు.

యస్యాన్తంనాది మధ్యం నహి కర చరణం నామగోత్రం న

సూత్రం నో జాతిర్నైవ వర్ణో న భవతి పురుషో నో నపుంసో నచస్త్రీ ।

నా కారం నో వికారం నహి జని మరణం నాస్తి

పుణ్యం న పాపం నోఽతత్త్వం తత్త్వమేకం సహజ సమరసం సద్గురుస్తన్నమామి । 324

ఏ గురుదేవునికి ఆదిమధ్యాంతములు లేవో, కరచరణాదులు లేవో, నామగోత్రాలు లేవో, సూత్రములేదో, జాతి వర్ణాదులు లేవో, ఎవడు పురుషుడు కాడో, స్త్రీ కాడో, నపుంసకుడు కాడో, ఎవనికి ఆకారము లేదో, వికారములేదో, పుణ్యపాపములు లేవో, అసత్యము లేదో, ఏకమై సమరసమై యుండు అట్టిగురుదేవునికి నమస్కారము.

నిత్యాయ సత్యాయ చిదాత్మకాయ
నవ్యాయ భవ్యాయ పరాత్పరాయ ।
శుద్ధాయ బుద్ధాయ నిరంజనాయ
నమోఽస్తు నిత్యం గురుశేఖరాయ । 325

నిత్యుడు, సత్యస్వరూపుడు, స్తుతింపదగినవాడు, శుభకరుడు, పరాత్పరుడు, పరిశుద్ధుడు, జ్ఞానస్వరూపుడు,నిరంజనుడు నగు గురుశేఖరునకు నమస్కారము.

సచ్చిదానంద రూపాయ వ్యాపినే పరమాత్మనే ।
నమశ్శ్రీ గురు నాథాయ ప్రకాశానంద మూర్తయే । 326

సచ్చిదానంద స్వరూపుడును, సర్వవ్యాపియు,పరమాత్మ రూపుడును, ప్రకాశానంద స్వరూపుడగు గురునాథునకు నమస్కారము.

సత్యానంద స్వరూపాయ బోధైక సుఖ కారిణే ।
నమో వేదాన్త వేద్యాయ గురవే బుద్ధి సాక్షిణే । 327

సత్యానంద స్వరూపుడును, ఆత్మజ్ఞానమే ముఖ్యమని భావించువాడును, వేదాంత వేద్యుడును, బుద్ధికి సాక్షియైన గురుదేవునకు వందనములు.

నమస్తే నాథ భగవన్ శివాయ గురురూపిణే ।
విద్యావతార సంసిద్ధ్యై స్వీకృతానేక విగ్రహ । 328

విద్యను అనుగ్రహించు కొరకై అనేక మూర్తులను ధరించిన స్వామీ ! గురుదేవా! భగవంతా! నీకు నమస్కారము.

నవాయ నవరూపాయ పరమార్థైక రూపిణే ।
సర్వాజ్ఞాన తమో భేద భానవే చిద్ఘనాయతే । 329

స్తుతి రూపుడును, నిత్యనూతనుడును, పరమార్థమే స్వరూపముగా గలవాడు, సమస్త అజ్ఞాన చీకటిని పోగొట్టుటలో భాస్కరుడును, ప్రకాశైక రూపుడును అగు గురుదేవునకు వందనములు.

స్వతంత్రాయ దయాక్లృప్త విగ్రహాయ శివాత్మనే ।
పరతంత్రాయ భక్తానాం భవ్యానాం భవ్యరూపిణే । 330

స్వతంత్రుడును, దయాదేహము గలవాడును, ఈశ్వర రూపుడును, భక్తులకు స్వాధీనమైనవాడును, మంగళ స్వరూపులకు దివ్య మంగళమైన వాడును అగు నీకు నమస్కారము.

వివేకినాం వివేకాయ విమర్శాయ విమర్శినాం ।
ప్రకాశినాం ప్రకాశాయ జ్ఞానినాం జ్ఞానరూపిణే । 331

జ్ఞానవంతులకు జ్ఞానరూపుడును, విచారణ గలవారికి విచారణ స్వరూపుడును, తేజోవంతులకు ప్రకాశైక రూపుడును, ఆత్మజ్ఞానులకు పరమాత్మ జ్ఞాన రూపుడును అగు గురుమూర్తికి వందనములు.

పురస్తా త్పార్శ్వయోః పృష్ఠే నమస్కుర్యాదు పర్యధః ।
సదా మచ్చిత్త రూపేణ విధేహి భవదాసనమ్ । 332

అట్టి గురుదేవునికి ముందు నమస్కరించాలి. వెనుక, ప్రక్కయందు, పైన, క్రింద నమస్కరించాలి. గురుదేవా! సదా నా మనస్సు మీ ఆసన రూపమై యుండుగాక!

శ్రీగురుం పరమానన్దం వన్దే హ్యానన్ద విగ్రహమ్ ।
యస్య సన్నిధి మాత్రేణ చిదానన్దాయతే మనః 333

ఎవని సన్నిధానమున మనస్సు చిదానందమును అనుభవించు చున్నదో అట్టి పరమానందమును కలిగించు ఆనంద విగ్రహరూపుడైన గురువునకు ప్రణామములు.

నమోఽస్తు గురవే తుభ్యం సహజానంద రూపిణే ।
యస్య వాగమృతం హన్తి విషం సంసార సంజ్ఞకమ్ । 334

ఏ గురుదేవుని వాగమృతము సంసార విషమును హరించుచున్నదో సహజానంద స్వరూపుడైన అట్టి గురుదేవునకు వందనములు.

నానా యుక్తోప దేశేన తారితా శిష్య సన్తతిః ।
తత్కృపా సార వేదేన గురు చిత్పద మచ్యుతమ్ । 335

అనేక విధములైన ఉపదేశము అనెడి గురుదేవుని దయా రూప జ్ఞానముచేత శిష్యులు తరించినవారై అవ్యయమైన గురు పదమును పొందుచున్నారు.

అచ్యుతాయ నమస్తుభ్యం గురవే పరమాత్మనే ।
స్వారా మోక్ష పదేచ్ఛూనాం దత్తం యేనాచ్యుతం పదం । 336

నిత్యము ఆత్మయందు క్రీడించు ఆసక్తి గలవారికి అవ్యయమైన బ్రహ్మస్థానమును అనుగ్రహించు గురుదేవునకు వందనములు.

నమోఽచ్యుతాయ గురవేఽ జ్ఞాన ధ్వాన్తైక భానవే ।
శిష్య సన్మార్గ పటవే కృపా పీయూష సిన్ధవే । 337

అచ్యుతుడును, అజ్ఞాన చీకట్లను పారద్రోలు సూర్యుడును, శిష్యులను సన్మార్గమున నడుపువాడును, దయామృత సాగరుడును అగు గురుదేవునికి నమస్కారము.

ఓ మచ్యుతాయ గురవే శిష్య సంసార సేతవే ।
భక్త కార్యైక సింహాయ నమస్తే చిత్సుఖాత్మనే । 338

శిష్యుల యొక్క సంసారమునకు వంతెన వంటి వాడును, భక్తుల కార్యములను సిద్ధింప చేయు సింహమును, అచ్యుత రూపుడును, ఓంకార రూపుడగు గురుదేవునకు వందనములు.

గురు నామ సమం దైవం నపితా న చ బాంధవాః ।
గురు నామ సమ స్స్వామీ నేదృశం పరమం పదమ్ । 339

గురుదేవుని నామముతో సమానమగు దైవము లేదు. తండ్రియు లేదు. బంధువులు లేరు. గురునామ సముడైన ప్రభువు లేదు. మోక్షస్థానము లేదు.

ఏకాక్షర ప్రదాతారం యో గురుం నైవ మన్యతే ।
శ్వాన యోని శతం గత్వా చండాలేష్వపి జాయతే । 340

ఏకాక్షరమును ప్రసాదించు గురుదేవుని ఎవడు తలపడో అట్టివాడు కుక్కగా వంద జన్మలను ఎత్తి చండాలుడుగా పుట్టుచున్నాడు.

గురుత్యాగా ద్భవేన్మృత్యుః మంత్ర త్యాగా ద్దరిద్రతా ।
గురు మంత్ర పరిత్యాగీ రౌరవం నరకం వ్రజేత్ । 341

గురువును వదలిన వానికి మృత్యువు లభించును. మంత్రమును మరచిన వానికి దారిద్ర్యము కలుగును. గురువును, మంత్రమును వదలినవాడు రౌరవము అను నరకమును పొందును.

శివక్రోధాద్గురుస్త్రాతా గురుక్రోధాచ్ఛివో న హి ।
తస్మాత్సర్వ ప్రయత్నేన గురోరాజ్ఞాం న లంఘయేత్ । 342

శివుడు కోపించిన గురువు రక్షించును. గురువు కోపించిన శివుడు రక్షించడు. కనుక సర్వప్రయత్నముల ద్వారా గురుదేవుని ఆజ్ఞను దాటగూడదు.

సంసార సాగర సముద్ధరణైక మంత్రం
బ్రహ్మాది దేవ ముని పూజిత సిద్ధ మంత్రమ్ ।
దారిద్ర్య దుఃఖ భవరోగ వినాశ మంత్రం
వందే మహాభయ హరం గురురాజ మంత్రమ్ । 343

గురు మహామంత్రము సంసార సాగరము నుండి ఉద్ధరించును. బ్రహ్మ, దేవ, మహర్షులు పూజించు సిద్ధమంత్రము. దారిద్ర్యమును, దుఃఖమును, భవరోగమును, నశింప చేయు మంత్రము. మహాభయము నుండి రక్షించు 'గురు' అనెడి మంత్రరాజమునకు నమస్కారము.

సప్తకోటి మహామంత్రాః చిత్త విభ్రమ కారకాః ।
ఏక ఏవ మహామంత్రో గురరిత్యక్షర ద్వయమ్ । 344

ఏడు కోట్ల మహామంత్రములు చిత్త చాంచల్యమునకు కారణమగుచున్నవి. 'గురు' అనెడి రెండు అక్షరముల మంత్రమే శాంతిని ప్రసాదించుచున్నది.

ఏవముక్త్వా మహాదేవః పార్వతీం పునరబ్రవీత్ ।
ఇదమేవ పరం తత్త్వం శృణుదేవి సుఖావహమ్ । 345

ఈ విధముగా చెప్పి మహాదేవుడు మరల పార్వతీదేవితో చెప్పుచున్నాడు. పార్వతీ! వినుము. ఈ గురు తత్త్వమే పరతత్త్వమగుచున్నది.

గురుతత్త్వ మిదం దేవి సర్వముక్తం సమాసతః ।
రహస్య మిద మవ్యక్తం నవ దేద్యన్య కస్యచిత్ । 346

పార్వతీ ! ఈ గురుస్వరూపము సంపూర్ణముగా చెప్పబడినది. రహస్యమును, అప్రకటమును అగు ఈ గురుతత్త్వము ఎవరికండే వారికి చెప్పకూడదు.

న మృషా స్యాదియం దేవి మదుక్తిః సత్యరూపిణీ ।
గురుగీతా సమం స్తోత్రం నాస్తి నాస్తి మహీతలే । 347

దేవీ! ఈ నా వచనము సత్యమైనది. అసత్యము కానేరదు. గురుగీతకు సమమైన స్తోత్రము ఈ భూమండలమున లేదు.

గురు గీతా మిమాం దేవి భవదుఃఖ వినాశినీం ।
గురు దీక్షా విహీనస్య పురతో న పఠేత్ క్వచిత్ । 348

దేవీ ! సంసార దుఃఖములను నశింప చేయు ఈ గురుగీతను గురుదీక్షా విహీనుల యెదుట పఠించకూడదు.

రహస్య మత్యన్త రహస్య మేత న్న పాపినా లభ్యమిదం మహేశ్వరి ।
అనేక జన్మార్జిత పుణ్య పాకా ద్గురోస్తు తత్త్వం లభతే మనుష్యః । 349

మహేశ్వరి! ఈ గురుగీత రహస్యములలో కెల్ల రహస్యమైనది. దీనిని పాపులు పొందలేరు. అనేక జన్మలయందు ఆర్జించిన పుణ్యము వలన గురుతత్త్వము మనుజులకు లభించుచున్నది.

యస్య ప్రసాదాదహ మేవ సర్వం మయ్యేవ సర్వం పరికల్పితంచ ।
ఇత్థం విజానామి సదాత్మరూపం తస్యాంఘ్రి పద్మం ప్రణతో౽స్మి నిత్యమ్ । 350

ఎవని అనుగ్రహము వలన నేను సర్వమై ప్రకాశించుచున్నానో, నాయందే సర్వము కల్పించబడి యున్నదో, ఇలా తెలిసి కొనుట చేత సమస్తము నిత్యాత్మగా తెలియుచున్నదో అట్టి గురుదేవుని అంఘ్రి యుగ్మములకు ప్రణామములు.

అజ్ఞాన తిమిరాన్ధస్య విషయాక్రాన్త చేతసః ।
జ్ఞాన ప్రభా ప్రదానేన ప్రసాదం కురుమే ప్రభో । 351

అజ్ఞాన తిమిరముచే అంధుడనై, విషయాసక్తమైన చిత్తముగల నాకు జ్ఞాన ప్రకాశమును ప్రసాదించి తరింపచేయుము.

సమాప్తము.

